ANDHRA JYOTI, VIJAYAWADA. Regd. No. HVJ 37

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : వార్ల వెంకటేశ్వరరావు

ఉదయం ★★★ Telephones : 74212, 74343

నంపుటి 17 నంచిక 139 | విజయవాడ, నవంబరు 21, 1976 ఆదివారం | 10 పేజీలు 40 పైసలు

సారా, బ్రాందీ, విస్కి
అలవాటు మాన్పుటకు
ఇంజక్షన్లద్వారా వైద్యము చేయబడును.
పోను : 21310
డా॥ యం. వి. సుబ్బారావు M.D. (U.S.A)
తిరుమల వైద్యశాల
మస్తాను దర్గావద్ద, గుంటూరు-4.

మోహన్ మీకిన్సు, ఆపిల్‌జ్యూస్, కార్నెట్టోను
బేకరి అయిస్‌క్రీంముడిసరుకులు
హోల్‌సేల్‌గాను, రిటైల్‌గాను
దొరుకును
Phone: off: 72005 Resi: 77724
కస్తూరి బిజినెస్
R.T.C. బస్సుస్టాండ్‌వద్ద, ఏలూరురోడ్డు, విజయవాడ-2

123392

అపూర్వమైన క్యాలెండర్

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 20 — క్రీస్తుశకం ఒకటవ సంవత్సరం మొదలు 20,000ల సంవత్సరాల వరకు తెలుగు, ఇంగ్లీషు భాషలలో ఒకే ఒక పుటలో రూపొందించిన అపూర్వమైన క్యాలెండర్ ఇటీవల వెలుగులోకి వచ్చింది.

ఎంతో ప్రతిభావంతంగా కూర్చు చేసిన ఈ క్యాలండర్‌ను చూచి, లీప్ సంవత్సరంతోపాటు, ఏ సంవత్సరంలోనైనా ఏ నెలలోనైనా, ఏ తేదీననైనా అది, సోమ, మంగళ, బుధవారటి వారాలలో ఏది వస్తుందో గుర్తించి చెప్పవచ్చు.

బొబ్బిలి సంస్థాన సిద్ధాంతి అయిన శ్రీ కొటికెలపూడి నరసింహశర్మ క్రీస్తుశకం 1808వ సంవత్సరంలో ఈ క్యాలెండర్‌ను రూపొందించారు.

శ్రీ అరవెల్లి లక్ష్మీ నారాయణాచార్యుల ద్వారా శ్రీకాకుళం నుంచి ఈ మధ్య సేకరించిన కొన్ని అమూల్య అముద్రిత గ్రంథాలలో ఇది బయల్పడినదని ఓరియంటల్ మాన్యుస్క్రిప్ట్ లైబ్రరీ, పరిశోధనాసంస్థ డైరెక్టర్ "కళాప్రపూర్ణ" శ్రీ వడ్లమూడి గోపాలకృష్ణయ్య వెల్లడించారు.

'ఎయిర్ బస్సు' కలకత్తా రాక

కలకత్తా, నవంబరు 20 — ఇండియన్ ఎయిర్‌లైన్స్ కొత్తగా సమకూర్చుకున్న "ఎయిర్ బస్సు" న్యూఢిల్లీ నుంచి 180 మంది ప్రయాణీకులను తీసుకుని నిన్న ఇక్కడకు వచ్చింది. ప్రయాణీకులతోబాటు అరుబస్సుల బరువుగల సామాన్లుకూడా దానిలో వున్నాయి.

ఇక్కడి విమానాశ్రయంలో కొద్ది సేపు ఉన్న అనంతరం అది బొంబాయికి బయలుదేరి వెళ్ళింది.

ఎయిర్ బస్సు ఈ నెల 24వ తేదీ నుంచి బొంబాయి-ఢిల్లీ, బొంబాయి-కలకత్తా మధ్య రోజువారీ సర్వీస్ ప్రారంభిస్తుందని ఇండియన్ ఎయిర్ లైన్స్ నుంచి అందిన వర్తమానంవల్ల తెలుస్తున్నది.

'నిరోధ్'లలో 'చరస్' రవాణా

సిమ్లా, నవంబర్ 20— నిరోధ్‌ను దుర్వినియోగం చేస్తున్నట్టు బిలాస్‌పూర్ పోలీసులు కనుగొన్నారు.

అనేక నిరోధ్‌లలో ఒక కిలోగ్రామ్‌కు పైగా "చరస్"ను (గంజాయి) ఒక విదేశీయుడు తీసుకెళ్తుండగా పట్టుకొన్నట్టు జిల్లా పోలీసు అధికారి శ్రీ ఆర్. కె. మెహతా చెప్పారు.

ఆ విదేశస్తుడు, మనాలి నుంచి చండీఘర్ వెడుతున్న బస్సులో ప్రయాణం చేస్తుండగా పోలీసులు దాడిచేసి ఆ దొంగవస్తువును పట్టుకొన్నట్టు ఆయన చెప్పాడు.

కొన్ని పురావస్తువులుకూడా ఆయన వద్ద నుంచి స్వాధీనం చేసుకొన్నారు.

దేశంలోపల, వెలుపల పొంచివున్న శక్తులవల్ల పురోగతికి ప్రమాదం: జాతికి ప్రధాని హెచ్చరిక

జవహర్‌నగర్, నవంబర్ 20—దేశంలోను, వెలుపల, బలవత్తరమైన శక్తులు, గ్రూపులు, వ్యక్తులు "మన పురోగతి ట్రెయిన్‌ను పట్టాలు తప్పించాలనే ఇప్పటికీ కాంక్షిస్తున్నాయి" అని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడు జాతికి హెచ్చరిక చేశారు.

"భవిష్యత్తును, కనీసం ప్రస్తుతపు వాస్తవ పరిస్థితులనైనా చూడలేనంతగా వారు తమ చుట్టూ ద్వేష, వైషమ్యాలను ఆవరింపచేసుకొన్నారు" అని ప్రధాని అన్నారు.

"మనమింకా ప్రమాదంనుంచి బయట పడలేదని", నే డిక్కడ తననుకలుసుకొన్న నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ జాతీయ కౌన్సిల్ సభ్యులతో మాట్లాడుతూ ప్రధాని అన్నారు.

కొన్ని సందర్భాలలో ఒకటి, రెండు రాష్ట్రాల నుంచి ఏర్పాటు వాద ధోరణలు ఇంకా దురదృష్టవశాత్తు వినవస్తున్నాయని ఇటువంటి ధోరణులు కొన్ని సార్లు అంతరిస్తూ తిరిగి తలెత్తుతున్నాయని ఆమె అన్నారు.

ఆర్థికపరిస్థితి ప్రకటన తదుపరి, కొన్ని విదేశీ శక్తులు ఇటువంటి వేర్పాటువాద ధోరణులను ప్రోత్సహించడానికి ప్రయత్నిస్తున్నాయని. దేశంలో వాటికి ఏ విధమైన బలం వుద్దరు లేకపోయినా బహాళంగా ప్రచారంచేస్తున్నాయని ప్రధాని అన్నారు. "వారికి ధన సహాయం కూడా లభిస్తున్నదనడంలో నాకు సంశయం లేదు. అలా కాని పక్షంలో ఈ విధమైన ప్రచారం సాగించడం సాధ్యపడదు" అని ఆమె అన్నారు.

జాతి చరిత్రలో ముఖ్యమైన ఘట్టంలో జరుగుతున్నందున, రేపటి నుంచి ఇక్కడ ప్రారంభం కానున్న ఎ. ఐ. సి. సి. సమావేశం చాలా ముఖ్యమైనదని ప్రధాని వివరించారు.

ఈ సమావేశానికి ప్రత్యేక లక్షణాలున్నాయి. ఎ. ఐ. సి. సి. సమావేశాలు సాధారణంగా ముక్తసరిగా వ్యవహార సరళిలో జరుగుతాయని అయితే ఈపర్యాయం పార్టీ మహాసభల వలె జరుగుతున్నాయని ప్రధాని అన్నారు.

ఇంతవరకు కాంగ్రెసులో లేనట్టి జాతీయ జీవన ప్రధాన వాహినిలో అయినా లేనట్టి వారిని తొలిసారిగా ఆహ్వానిస్తున్నాం" అని ప్రధాని అన్నారు.

"అందుచేత ఇదిచాలా ముఖ్యమైన సమావేశం. ఇది జాతి చరిత్రలో ముఖ్యమైన మలుపు" అని ఆమె అన్నారు.

ఏ పార్టీకైనా విద్యార్థి విభాగం ముఖ్యమైనది. స్వాతంత్ర్య పోరాటంలో ఈ దేశ విద్యార్థులు కీలకమైన పాత్ర నిర్వహించారు. "అభివృద్ధికై జరుగుతున్న పోరాటంలో కూడా విద్యార్థులు అలాంటి పాత్ర వహించగలరనే ఆశిస్తున్నాం" అని ప్రధాని అన్నారు.

రాజకీయాలలో తలదూర్చవలదని విద్యార్థులకు సలహా ఇస్తూ, రాజకీయాలు రెండు రకాలని ప్రధాని అన్నారు. అందులో ఒకటి స్వాతంత్ర్యానికి సంబంధించిన రాజకీయాలు "విస్తృత లక్ష్యంకోసం మనందరికీ దానితో ప్రమేయమున్నది" అని ఆమె వివరించారు.

రెండవ రకం, వ్యక్తి గత ప్రయోజనానికి ఉద్దేశించిన రాజకీయాలు. కాంగ్రెసు వాదులంతా దానికి అతీతులని తాను చెప్పడంలేదని, అయితే "వాటిలో చిక్కుపడరాదనేదే పార్టీగా మన లక్ష్యం" అని ప్రధాని అన్నారు.

ఎవరైనా ఒకరికి కొంత ప్రోత్సాహం ఇవ్వడంలోనే" తనకే పదవి లభిస్తుందా అని ఆలోచించడం మొదలు పెడతాడు". అది పోటీలకు, జాతికి ఏమాత్రం ప్రయోజన కరం కానట్టి వాతావరణానికి దారి తీస్తుంది. ఇది కాంగ్రెస్ సంస్థకున్న సమస్యలో ఒకటని ఆమె వివరించారు.

జాతీయ కృషికి వివిధభాగాల కావలసిన శక్తిసామర్థ్యాలు దీనివల్ల హరించిపోతాయని ఆమె అన్నారు.

సకల కార్యకలాపాలలో దేశం ఏ ఒక్కరికి తీసిపోనట్టుగా చేయడానికి అత్యంత నైపుణ్యం కలవారు భారతదేశానికి అవసరమని ఆమె అన్నారు.

నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ప్రారంభించిన సత్యాగ్రహాన్ని పేర్కొంటూ, అది నానాటికి పటిష్టంకాగలదని ఆమె లకు ఉద్బోధించారు.

ఆశాభావం వ్యక్తంచేశారు." యువజన కాంగ్రెస్‌తో కలహించవద్దు. జాతీయ కాంగ్రెసుతో కలహించవద్దు. మీలో మీరు కలహించుకోవద్దు! అని ఆమె వారికి హితవు చెప్పారు.

ఈ కలహాలన్నిటికి స్వస్తిచెప్పి, కార్యతత్పరత అలవరుచుకొంటే మీరు గర్వకారణంకాగలరు అని చెబుతూ, ఇప్పుడు భారతీయ యువజనులను గురించి తాను గర్విస్తున్నానని ఆమె అన్నారు.

యూనివర్శిటీలలో సవ్యమైన వాతావరణాన్ని కల్పించవలసిందిగా ఆమె విద్యార్థులకు ఉద్బోధించారు.

లోకం తీరు

"రోడ్డుమీద బురద చిందకుండా వుండాలని కుప్పి గంతులు వేసుకుంటూ వచ్చా. నడుము పట్టేసింది!"

శ్రీమూర్తిరాజుపాఠశాలలు స్థానిక సంస్థలకు బదిలీ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

ఏలూరు, నవంబర్ 20— రాష్ట్ర మాజీ మంత్రి శ్రీ మూర్తిరాజుకు చెందిన చింతలపాటి బావిరాజు ధర్మసంస్థ తాలూకు అన్ని పాఠశాలలను ఆయాప్రాంతాలలోని స్థానిక సంస్థలకు బదలాయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినది.

గత రాత్రి ఇక్కడ పరిషత్తు గెస్టుహౌస్ వద్ద ఆ విద్యాసంస్థలకు చెందిన వందలాది మంది ఉపాధ్యాయులు వర్షాన్ని కూడా లెక్కచేయక రాష్ట్ర విద్యాశాఖ మంత్రి శ్రీ మండలి వెంకట కృష్ణారావును కలుసుకొన్నప్పుడు ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు.

ప్రభుత్వం నిర్ణయం ప్రకారం మునిసిపాలిటీ ప్రాంతాలలోని 18 సెకండరీ స్కూల్స్ మునిసిపాలిటీలకు. ఇతర ప్రాంతాలలోని 36 సెకండరీ స్కూల్స్ పరిషత్తులకు బదలాయిస్తారు.

హైదరాబాద్‌లోని మూడు అప్పర్ ప్రయిమరీ స్కూల్స్, రెండు సెకండరీ స్కూల్స్ ఏలూరుకు సమీపాన వున్న వీజీకల్ ఎడ్యుకేషన్ కాలేజీని ప్రభుత్వం నిర్వహిస్తుంది.

చిన నిండ్రకొలను, ఏలూరు, లేపాక్షిలో వున్న ఓరియంటల్ కాలేజీలను స్థానిక కమిటీలకు అప్పగిస్తారు.

ఈ నిర్ణయం వల్ల అన్‌ఎయిడెడ్ స్కూల్స్‌కు కొత్తగా గ్రాంటు రూపేణా 5 6 లక్షల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం భరించవలసి వుంటుంది.

ఈ విద్యా సంస్థలకు ఇది వరకే ఏటా 22 లక్షల రూపాయలకు రాష్ట్ర ప్రభుత్వం గ్రాంటుగా ఇస్తున్నది.

తగిన విద్యార్థుల సంఖ్యలేని అన్‌ఎయిడెడ్ స్కూల్స్‌ను సమీపాన వున్న పాఠశాలలలో కలిపివేస్తారని విద్యా శాఖ మంత్రి శ్రీ కృష్ణారావు సూచించారు.

1975 సెప్టెంబరు నుంచి ఈ ధర్మసంస్థకు చెందిన పాఠశాలలను రాష్ట్రప్రభుత్వం నియమించిన ప్రత్యేకాధికారి నిర్వహిస్తున్నారు.

ఈ పాఠశాలలలో 750 మందికిపైగా ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు.

బాలామంది ఉపాధ్యాయులకు కడచిన 22 నెలలుగా జీతాలను ఇవ్వడంలేదు. ఈ విషయమై గతరాత్రి వారు విద్యాశాఖ మంత్రికి విజ్ఞప్తి చేశారు.

ఈ ఏడాది 3 వేల టన్నుల అరటి పండ్ల ఎగుమతి

మద్రాసు, నవంబరు 20— ప్రభుత్వ రంగానికి చెందిన అరటి, ఇతర ఫలాల వాణిజ్యం కార్పొరేషన్ వర్తమాన సంవత్సరంలో 3000 టన్నుల అరటి పండ్లను ఎగుమతిచేయడానికి ప్రతిపాదించింది. గత సంవత్సరం ఈకార్పొరేషన్ 2090టన్నుల అరటి పండ్లను ఎగుమతి చేసింది.

త్రాగుడు దుర్వ్యసనం నుంచి ప్రజలను విముక్తులను కావించడానికి ప్రత్యేక సంస్థను కర్ణాటక ప్రభుత్వం ఏర్పాటు చేసినట్టు బెంగుళూరు వార్త.

చైనాలో తిరిగి భూకంపం సంభవించే సూచన

పీకింగ్, నవంబరు, 10— అద్యతన భావిలోనే ఉత్తర చైనాకు తిరిగి భూకంపం ప్రమాదం రాగలదని నేడు చైనీస్ నిపుణులు హెచ్చరించారు. విదేశీయులు అప్రమత్తంగా వుండాలని వారు సూచించారు.

నేషనల్ యూత్ కాంగ్రెసు ప్రస్తుత నాయకత్వం కొనసాగే సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి)

జవహర్‌నగర్, నవంబర్ 20—శ్రీమతి అంబికాసోని నాయకత్వాన జాతీయ యూత్ కాంగ్రెసు కార్యవర్గం అధికారంలో మరి ఆరు నెలలపాటు కొనసాగుతుంది. అప్పటికిగాని ఎన్నికైన కార్యవర్గం అధికారంలోకి రాదు.

సమితి స్థాయినుంచి ఎన్నికలు జరుగుతాయని శ్రీ సంజయ్‌గాంధి ప్రకటించడంతో యూత్ కాంగ్రెసు నాయకత్వంలో మార్పులు వస్తాయన్న ఊహాగానాలు అంతమయ్యాయి.

35 సంవత్సరాలు పైబడినవారు వుండకూడదన్న పార్టీ నియమావళిలోని నిబంధన ప్రకారం, తనకు 35 సంవత్సరాలు పూర్తి అయినందున అధ్యక్ష పదవి నుంచి వైదొలగుతానని శ్రీమతి అంబికాసోనీ చెప్పారని చెప్పే దాదినిబట్టి, యూత్ కాంగ్రెసు నాయకత్వం మారుతుందని భావించారు.

ఎన్నికలు జరిగేవరకు పదవిలో కొనసాగవలసిందని శ్రీమతి ఇందిరాగాంధి, శ్రీ సంజయ్‌గాంధి, కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ బరువా కోరినట్టుతెలుస్తున్నది. కనీసం యూత్ కాంగ్రెసు వరకైనా అడ్‌హాక్ కమిటీలపద్ధతిని రద్దుచేయాలని వారుకోరుతున్నారు. ఇది దృష్టిలో పెట్టుకొనే సభ్యత్వం చేర్పించే ఉద్యమాన్ని యూత్ కాంగ్రెసు యిటీవల తీవ్రతరం చేసింది.

(మిగతా 3 వ కాలంలో)

విదేశీ వాణిజ్యం లోటు త్వరలో భర్తీ

కలకత్తా, నవంబరు 20—మన విదేశీ వాణిజ్యంలో లోటు ఈ ఆర్థిక సంవత్సరం అంతానికి భర్తీ కాగలదని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడిక్కడ చెప్పాడు.

ఢిల్లీనుంచి గౌహతి వెళ్ళుతూ మార్గమధ్యంలో ఇక్కడ విమానాశ్రయంలో ఆగినప్పుడు పైవిషయాన్ని చెప్పారు.

ఆయిల్ ఎగుమతిదేశాలు పెంచనున్న ఆయిల్ ధరవల్ల మనకు తప్పనిసరిగా నష్టం సంభవిస్తుందని శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు. ఆయిల్ ధరను మరెంత మేరకు పెంచితే ఆ మేరకు మనకు నష్టం వాటిల్లుతుందని, ఈ పెరుగుదల ఎక్కువగా వుండబోదని ఆశిద్దామని ఆయన అన్నారు.

ఆస్కార్ అవార్డు పోటీలకు 'చోమనదుడి' ఎన్నిక

బొంబాయి, నవంబర్ 20— ఉత్తమ విదేశ భాషాచిత్రానికి అమెరికా వలనచిత్ర అకాడమి ఇచ్చే "ఆస్కార్" అవార్డు పోటీలకు భారతదేశం తరపున పంపడానికి కన్నడ చిత్రం "చోమనదుడి"ని ఎన్నుకున్నారు.

జాతీయ స్థాయిలో ఈ చిత్రానికి ఉత్తమ కథాచిత్రం అవార్డు వచ్చింది. ఈ చిత్రానికి శ్రీ బి. వి. కరంత్ దర్శకత్వం వహించారు. నిర్మాత శ్రీ అశోక్‌కుమార్ సుపెర్డ. ఈ చిత్రంలో చోమడి పాత్రధారుడు శ్రీ ఎమ్.వి. వాసుదేవరావుకు జాతీయ స్థాయిలో ఉత్తమ నటుడి అవార్డు. ఈచిత్ర కథ రచయిత శ్రీ శివరామకరంత్‌కు ఉత్తమ రచయిత అవార్డు వచ్చాయి.

రేపు నగరానికి రాష్ట్రపతి రాక

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 20— రాష్ట్రపతి శ్రీ వఫ్రుద్దీన్ అలీ అహమ్మద్ ఈ నెల 22వ తేదీ సాయంత్రం 6-40 గంటలకు విమానంలో న్యూఢిల్లీ నుంచి ఇక్కడకు వస్తారు.

కాంగ్రెస్ కార్యక్రమాలలో యువతకు ప్రముఖ పాత్ర

—శ్రీ చంద్రజిత్ యాదవ్ ఉద్బోధ

జవహర్‌నగర్, నవంబర్ 20— పార్టీ కార్యక్రమాలను సమర్థంగా అమలు జరపడం యువజనులపై ఆధారపడి వున్నదని, అట్టి యువజనులను కాంగ్రెస్ ఎన్నటికీ దూరం చేసుకోజాలదని కేంద్ర గనులు, ఉక్కు, పరిశ్రమ శాఖ మంత్రి శ్రీ చంద్రజిత్ యాదవ్ నేడిక్కడ అన్నారు.

యువజన కాంగ్రెసు అఖిలభారత మహాసభలో ప్రసంగిస్తూ "యువజన కాంగ్రెసు పురోగతి నచ్చనివారు" కాంగ్రెసులో కూడా కొందరుండవచ్చునని శ్రీ యాదవ్ అన్నారు.

అయితే యువశక్తి లేకుండా పార్టీ తన కార్యక్రమాలను సమర్థంగా అమలు జరపజాలదని అటువంటివారు గుర్తించాలని "కాంగ్రెస్‌లో వారికి స్థానం లేకుండా చేస్తే కార్యక్రమాలను ఎవరు అమలు జరుపుతారు?" అని ఆయన ప్రశ్నించారు.

యువజనుల శక్తి సామర్థ్యాలను నిర్మాణాత్మక పథంలోకి శ్రీ సంజయ్ గాంధి మళ్ళించారని, జాతి తలపెట్టిన సాంఘిక, ఆర్థిక లక్ష్యాలను సాధించేవరకు యువజన కాంగ్రెస్ కార్యకర్తలు విశ్రమించరాదని ఆయన అన్నారు.

స్వాతంత్ర్యోద్యమ కాలంనాటి చైతన్యం తిరిగి అలవర్చుకోవలసిందిగా ఆయన యువజనులకు ఉద్బోధించారు.

స్వాతంత్ర్యోద్యమ కాలంలో వలెనే, నేటి మహత్తర ఆర్థిక కర్తవ్యాల నిర్వహణలో ఆదర్శ, కార్యదీక్షలనుప్రదర్శించవలసిందిగా ఆయన ఉద్బోధించారు.

"నేడు యువజన కాంగ్రెస్ పాత్ర" అనే విషయంపై ప్రసంగిస్తూ, జాతిమౌలిక సమైక్యతను, సమగ్రతను బలహీనపరచడానికి అడేపనిగా యత్నిస్తూ వచ్చిన, బూజుపట్టిన దృక్పథాలుగల శక్తులకు, అన్ని రకాల సంకుచిత ధోరణులు కల పిచ్చిన్న కర శక్తులకు వ్యతిరేకంగా పోరాడ వలసిన బాధ్యతను చరిత్ర యువతరం భుజస్కంధాలపై వుంచినదని ఆయనఅన్నారు.

మహాత్మాగాంధి, జవహర్‌లాల్‌నెహ్రూ వంటి మహానాయకులు జాతికి చేకూర్చిన విశాల దృక్పథం కుంచించుకు పోకుండా చూడడం యువజనుల కర్తవ్యమని ఆయన అన్నారు.

ఆధునిక శాస్త్ర పద్ధతులను, శాస్త్ర దృక్పథం, భావనా సరళి పెంపొందడానికి జాతి పూర్తిగా సమాయత్తమయ్యేందుకు వీలుగా, ప్రజల దృక్పథాలలో, జీవన విధానంలోనూ పరివర్తనం కోసమై తీవ్ర సంకల్పంతో అవిచ్ఛిన్నంగా ఉద్యమం సాగిందాలని కూడా ఆయన కోరారు.

"గాంధి, నెహ్రూలభారతదేశం ఎన్నటికీ జాతి దురభిమాన తత్వానికి పాల్పడ జాలదని" చెబుతూ, అంతర్జాతీయ దృక్పథాన్ని అలవరచుకోవలసిందిగా యువజనులకు ఆయన సలహా ఇచ్చారు.

భారత యువజనులు ప్రపంచ యువజనోద్యమంలో అంతర్భాగంగా భావించుకొని, సామ్రాజ్యవాదానికి, వలసతత్వానికి వ్యతిరేకంగా పోరాటంలో పాల్గొనాలని, అభ్యుదయకర లక్ష్యం సాధనకు కృషి చేయాలని ఆయన అన్నారు.

అందుచేత, భారతీయ యువజనులపై కాలీయ పిస్తువాన్ని ఆరంభించవలసిన, అదే సమయంలో నూతన ఆర్థిక వ్యవస్థను ఆవిష్కరించే కృషికి దోహదం చేయడంలో సమాన భాగస్వాములుగా పాల్గొనవలసిన బాధ్యతాద్వయం వున్నదని ఆయన వివరించారు.

రాజ్యాంగం ఉపక్రమణికలో "సెక్యులరిజం, సోషలిజం" చేర్చడంద్వారా, స్వాతంత్ర్య ప్రాప్తి నాటి నుంచి ప్రజలకు కాంగ్రెస్ పదేపదే చేస్తూ వచ్చిన వాగ్దానాలను నెరవేర్చారని శ్రీ యాదవ్ అన్నారు.

సోషలిస్టు సమాజాన్ని స్థాపిస్తామని కాంగ్రెస్ చెప్పడంలోగల అర్థం, కేవలం కొన్నిఆర్థికలక్ష్యాల సాధన, కొన్నిసాంఘిక దురాచారాల నిర్మూలన మాత్రమే కాదని ఆయన అన్నారు.

ఉన్నతమైన, సుసంపన్నమైన మానవ జీవనం, అంతర్జాతీయ స్నేహ, సహకార భావాల పెడుగుదల వంటి సృష్టమైన విలువలు గల సామాజిక వ్యవస్థను స్థాపించాలన్నదే మన అభిమతం". అని ఆయన అన్నారు.

వివిధ రాష్ట్రాల ప్రతినిధుల నివేదికలు

ప్రధాని 20 సూత్రాల కార్యక్రమం, శ్రీ సంజయ్‌గాంధి ఐదు సూత్రాల కార్యక్రమం అమలులో ప్రజల ఉత్సాహశక్తులను గురించి వివిధ రాష్ట్రాల ప్రతినిధులు వివరించారు. ఈ కార్యక్రమాల అమలులో ఎదు ఎదురవ్వలను వారు తెలియచేశారు.

శ్రీమతి అంబికాసోని చర్చలో జోక్యం చేసుకొని మాట్లాడుతూ, శ్రీ సంజయ్‌గాంధి త్రిసూత్ర కార్యక్రమాన్ని అమలు జరపవలసిందిగా ప్రతినిధులను కోరారు.

నూజిలెండ్‌చే ఏడు వికెట్లకు 265: టర్నర్ సెంచరీ

కాన్పూర్ క్రికెట్ టెస్ట్

కాన్పూర్, నవంబరు 20— భారత న్యూజిలెండ్ జట్లమధ్య ఇక్కడ "గ్రీన్ పార్క్" స్టేడియంలో జరుగుతున్న రెండవ క్రికెట్ టెస్ట్‌లో నేడు ఆట మూడవ రోజున తేనేటి విరామ సమయం తర్వాత 42 నిమిషాలకు న్యూజిలెండ్ జట్టు తమ మొదటి ఇన్నింగ్స్‌లో ఏడువికెట్ల నష్టానికి 265 పరుగులు చేసింది.

వెలుగు పరిగాలేక తేనీటి విరామ సమయం తర్వాత 42 నిమిషాలకు ఆటను ఆపివేశారు.

న్యూజిలెండ్ జట్టు కెప్టెన్ టర్నర్ 113 పరుగులు చేశారు. టెస్టు మ్యాచ్‌లలో టర్నర్ సెంచరీ చేయడం ఇదే ప్రథమం.

లంచ్ స్కోరు

కాన్పూర్, నవంబరు 20— భారత-న్యూజిలెండ్ జట్ల మధ్య ఇక్కడ "గ్రీన్ పార్క్" స్టేడియంలో జరుగుతున్న రెండవ క్రికెట్ టెస్ట్ మ్యాచ్‌లో నేడు ఆట మూడవ రోజు లంచ్ విరామ సమయానికి న్యూజిలెండ్ జట్టు తమ మొదటి ఇన్నింగ్స్‌లో రెండు వికెట్ల నష్టానికి 154 పరుగులు చేసింది.

టర్నర్ 79 పరుగులతోను, బ్రేస్వెల్ 17 పరుగులతోను బ్యాట్ చేస్తున్నారు.

అంతకు ముందు భారతజట్టు తమ మొదటి ఇన్నింగ్సులో తొమ్మిదివికెట్ల నష్టానికి 524 పరుగులుచేసిన విషయం పాఠకులకు విదితమే.

నిన్నటి ఆట ముగిసే సమయానికి వికెట్ నష్టపోకుండా 52 పరుగులు చేసిన న్యూజిలెండ్ జట్టు నేడు ఆట ప్రారంభించిన తర్వాతమొదటి ఓవర్‌లో నాల్గవ బాల్‌కే ఒక వికెట్‌ను కోల్పోయింది. అప్పుడు ఘాట్రి బౌలింగ్‌లో కిర్మాణీ క్యాచ్ చేసుగా 17 పరుగులకు హోవర్త్ అవుట్ అయ్యారు న్యూజిలెండ్ స్కోరు అప్పుడు 54 పరుగులు.

హోవర్త్ స్థానంలో వచ్చిన జాన్ పార్కర్ బేడీ బౌలింగ్‌లో ఘాట్రి క్యాచ్ చేయగా 34 పరుగులకు న్యూజిలెండ్ స్కోరు 118 పరుగుల వద్ద అవుట్ అయ్యారు.

పార్కర్ స్థానంలో వచ్చిన బ్రేస్వెల్ 17 పరుగులతోను, న్యూజిలెండ్ కెప్టెన్ టర్నర్ 79 పరుగులతోను లంచ్ విరామ సమయానికి బ్యాట్ చేస్తున్నారు.

COLLEGE OF TECHNOLOGY & ENGINEERING

Opp IITownPolice stn., Dabagardens, VISAKHAPATNAM-4. | Opp.KammaHostel, Governorpet, VIJAYAWADA-2. | 110, S. D. Road, Paradise X Roads, SECUNDERABAD-3

ఈ దిగువ ఇంజనీరింగ్ కోర్సులకు

ఉద్యోగులకు, నిరుద్యోగులకు, Postal/Personal శిక్షణ పొందుటకు ప్రవేశము కలదు ప్రాస్పెక్టస్ వెల రు. 4/- నగదు లేక M. O. ద్వారా.

1. A M. I.E. - స్టూడెంటుషిప్, సెక్షన్ 'A', & 'B'.
2. A.M.I.E.T E (ఎలక్ట్రానిక్స్):- స్టూడెంట్‌షిప్, సెక్షన్ 'A' & 'B'
3. A.M Ae S I. (ఏరోనాటికల్):- స్టూడెంట్‌షిప్, సెక్షన్ 'A' & 'B'
4. A.M.I I Chem E. (కెమికల్) - స్టూడెంట్‌షిప్. పార్టు, I & II
5. I. E. R. E (ఎలక్ట్రానిక్స్ మరియు రేడియో ఇంజనీరింగ్) (U K)

పై కోర్సులన్నీ ఉన్నత ప్రభుత్వోద్యోగాలకు B E తో సమానము.

6. A M. I. A E. (ఆటోమొబైల్):- స్టూడెంట్‌షిప్, సెక్షన్ 'A' & 'B'
7. L.C E.L.M E.,L E E & L E C E :- (ఎన్‌ట్రన్స్ & ఫైనల్)

ప్రవేశ అర్హత:- మెట్రిక్. ఇంటర్‌మీడియట్. బి. యస్ సి & డిప్లొమా.

మెట్రిక్ కానివారు దిగువ కోర్సులకు అర్హులు.

8. Automobile Mechanic. 9 Refrigeration & Air-Conditioning. 10. Draughtsman. 11. I.T I. Standard:- (a) ఆటోసర్వీసింగ్ (b) కార్పెంటరీ (c) వెల్డింగ్ (d) ఎలక్ట్రికల్ వైరింగ్

సౌకర్యములు:- లైబ్రరీ, ప్రాక్టికల్స్ మరియు హాస్టల్ వసతి.

ఆఫీసు వేళలు: 9 A. M. to 1 P. M. & 5 P. M. to 8 P. M.
ప్రిన్సిపాల్: B N. REDDY, B.E:M I E (I). 55 ఇంజనీర్ (Retd)
అడ్మిషన్లు: 9 A.M. to 8 P.M. సికింద్రాబాద్.

గమనిక: "ప్రవేశమునకు చివరిరోజు 8-12-76"

శ్రీ ప్రగతి నికేతన్
[కనకదుర్గాటాకీస్ ఎదుటి రోడ్డులో]
సూర్యారావుపేట, విజయవాడ-2. ఫోను: 77971

10వ తరగతి (తప్పినవారికి) మార్చి తరగతులు
ది. 1-12-76 నుండి ప్రారంభం

* అప్లికేషన్లు ది. 22-11-76 నుండి ఇవ్వబడును.
* సీట్లు పరిమితము
* హాస్టలు వసతి పరిమితము

కోటగిరి సీతారామమూర్తి, B. A, B. Ed. హెడ్మాష్టరు.
యలమంచిలి చంద్రశేఖర్, M.A, B.Ed. L.S.G.D. ప్రిన్సిపాల్.



ఆంధ్రజ్యోతి

"తమసోమా జ్యోతిర్గమయ"

రైలు ప్రమాదం

స్వతంత్ర భారత ఇటీవల తీసుకున్న కొన్ని చర్యల ఫలితంగా మన దేశంలో రైలు ప్రమాదాల సంఖ్య చాలా వరకు తగ్గిందని చెప్పవచ్చు. రైలు ప్రయాణాల భద్రత విషయంలో ఆ మధ్య కుంజ్రూ కమిటీ చేసిన పెక్కు సూచనలను అనుసరించి, సిగ్నలింగ్ మొదలైన విషయాలలో ఆధునిక పరికరాలను అమర్చడంవల్లనే రైలు ప్రమాదాల సంఖ్యను చాలావరకు తగ్గించుకోవడం సాధ్యమైంది. అందువల్ల, అప్పుడప్పుడు ఏవో స్వల్పమైన ప్రమాదాలు మినహాయిస్తే, ఇటీవల పెద్ద సంఘటనలంటూ ఏమీ జరగనందుకు మన రైల్వే శాఖను అభినందించవలసిందే.

అయితే, మొన్న బిట్రగుంట–కావలి మధ్య వెంకటేశ్వరపాలెం స్టేషన్ సమీపంలో జరిగిన రైలు ప్రమాదం ఘోరమైనది; విచిత్రమైనది; ఒకవిధంగా అనూహ్యమైనది కూడా.

ఈ ప్రమాదంలో అధికారుల ప్రకటన ప్రకారం తొమ్మిది మంది మరణించారు. దాదాపు 40 మందికి గాయాలు తగిలాయి.

అంతకు పూర్వం వచ్చిన విపరీతమైన గాలి వాన వల్ల వార్తా సంబంధాలు దెబ్బతిన్నమాట నిజమే. విపరీతమైన వర్షాలవల్ల ఒక్కొక్కప్పుడు రైలుమార్గం దెబ్బతినడం, రైళ్ళు పట్టాలు తప్పడం సంభవమే.

అయితే, మొన్న బుధవారంనాటి రాత్రి సంభవించిన ప్రమాదం రైలుపట్టాలు తప్పడం వల్ల జరిగింది కాదు. రైలుమార్గంపై వున్న ఒక గూడ్సు రైలును అదే మార్గంలో వెనుకగా వచ్చి, మరొక గూడ్సు రైలు ఢీకొన్నది. అంతటితో ఆగలేదు. విజయవాడ నుంచి మద్రాసు వైపు వెడుతున్న ప్యాసింజర్ రైలు–అదే మార్గంలో–వెనుక వైపుగా వచ్చి, రెండవ రైలును ఢీకొనడం జరిగింది. అంటే వరుసగా ఒకదాని వెనుక ఒకటిగా మూడు రైళ్లు ఒకే మార్గంలోకి వచ్చాయి. ఇది చాలా విచిత్రమైన పరిస్థితి. మూడు రైళ్ళు–ఒకటి కాదు, రెండు కాదు–ఒకే మార్గంలోకి వెళ్లడాన్ని రైల్వే అధికారులు ఎవ్వరూ గమనించనేలేదా? వార్తా సంబంధాలు దెబ్బతిన్నవని అనుకున్నప్పటికీ, ఒక స్టేషన్ నుంచి రైలును వదిలితేనె కదా అది రెండవ స్టేషన్‌కు వెళ్ళేది?

అన్నింటికంటె విచిత్రమైన విషయం–ఈ మూడు రైళ్ళను ఢీకొనడానికి నాల్గవ రైలు–జయంతి జనతా ఎక్స్‌ప్రెస్–కూడా అదే మార్గంపైకి రావడం. అంతకు పూర్వం దెబ్బతిన్న ప్యాసింజరు రైలుకు చెందిన గార్డు మందుగుండు సామగ్రి ప్రేల్చి, జయంతి జనతా ఎక్స్‌ప్రెస్‌ను ఆపకపోతే, మరింత ఘోరమైన ప్రమాదం జరిగివుండేది.

ఈ విధంగా ఆటుపూ ఆజ్ఞా లేకుండా, ఇన్ని రైళ్లు ఒకేసారి ఒకే మార్గంపైకి రావడంచూస్తే, ఇందుకు కేవలం వార్తాసంబంధాల విచ్ఛిత్తి మాత్రమేకాక, విధి నిర్వహణలో ఎవరైనా అలక్ష్యం చేశారా? అన్న అనుమానం కలుగుతుంది. ప్రకృతి వీభత్సాన్ని కొంతవరకు కారణంగా పేర్కొన్నా, ఈ ప్రమాద నివారణకు మానవ ప్రయత్నలోపం జరిగిందేమో కనుగొనడం అవసరం. అదే జరిగితే ఈ విధమైన ప్రయత్న లోపంవల్ల ఇలాంటి ప్రమాదాలు భవిష్యత్తులో జరగకుండా తీవ్రమైన చర్యలు తీసుకోవాలి.

ఈ ప్రమాదంలో మృతుల కుటుంబాలకు, గాయపడిన వారికి మా హృదయపూర్వకమైన సానుభూతి.

బల్గేరియా అధ్యక్షుడు బొంబాయి రాక

బొంబాయి, నవంబరు 20— మూడు రోజులపాటు పర్యటించడానికి బల్గేరియా అధ్యక్షుడు టోడార్ జివకోవ్ నిన్న సాయంత్రం ప్రత్యేక విమానంలో బెంగుళూరు నుంచి బొంబాయికు వచ్చారు.

ఆయన వెంట ఆయన కుమార్తె మేడమ్ ల్యూడ్మిల్లా జివకోవ్ కూడా వున్నారు.

నీతి సలహాలు

గురువు చందాలు జరగడానికి కారణం అవి ప్రాయాలు భేదించడమే.

—మార్క్ ట్వేన్

పెట్రోల్ ధరను తిరిగి హెచ్చించే అవకాశం

వియన్నా, నవంబర్ 20—వచ్చేసంవత్సరాంతం నుంచి పెట్రోల్ ధరలు తిరిగి పెంచడం సమర్థనీయం అనే అంశంపై పెట్రోల్ ఎగుమతి దేశాల అధికారులు ఒప్పందానికి వచ్చినట్టు తెలుస్తున్నది.

అయితే, ప్రపంచంలోని వివిధ ప్రాంతాల నుంచి అందిన ప్రకటనలనే, ఇంత హ్యూజు ధరల సమస్యపై వివాదం తప్పదని తెలియజేస్తున్నాయి. పెట్రోలియం ఎగుమతి దేశాల సంస్థ మంత్రుల స్థాయి సమావేశం వచ్చే మాసంలో ధరల విధానాన్ని నిర్ణయించడానికి జరుగనున్నది.

సౌదీ అరేబియా వైఖరి

న్యూయార్క్, నవంబర్ 20—పెట్రోల్ ధరలో పది శాతానికి మించి పెరుగుదలకు సౌదీఅరేబియా సమ్మతించబోదని పెట్రోల్ పరిశ్రమ మంత్రి షేక్ అహమ్మద్ జాకి యామనీ చెప్పారు.

అమెరికా జపాన్‌లలో పెట్రోల్ నిల్వలకు తహతహ

లండన్, నవంబర్ 20—పెట్రోలియం ఎగుమతి దేశాల సంస్థ తిరిగి ధరలను పెంచే లోపలనే వీలైనంతగా పెట్రోల్‌ను నిల్వచేసికొనాలని అమెరికా, జపాన్‌లలో వినియోగదారులు ఇతర దేశాలలో కంటె హెచ్చుస్థాయిలో ప్రయత్నాలు జరుపుతున్నట్టు తెలియ వచ్చింది.

శ్రీ బారువా సంతాపం

జవహర్‌నగర్, నవంబరు 20—మౌలానా అబ్దుల్ హమీద్ భషాని మృతివల్ల బంగ్లాదేశ్ గొప్ప దేశభక్తు విస్వాతంత్ర్యయోధుని కోల్పోయిందని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ డి. కె. బారువా తమ సంతాప సందేశంలో పేర్కొన్నారు.

ఇండియాకు స్పిన్నర్‌లు సాధించిన విజయం

త్రిదిలో అనుకున్న విధంగానే మొదటి టెస్ట్‌ను ఇండియా గెలుచుకున్నది. రెండవ టెస్టులో మొదటిమూడు రోజులునీరసంగా, నిర్జీవంగా జరిగిడ్రాగా ముగుస్తుందని అనుకున్న టెస్టు నాలుగవ రోజు జీవాన్ని పొందింది. చివరిరోజున ఇక అంతాతయిపోయింది, ఈ నిమిషంలోనో. మరునిమిషం

వెంకటరాఘవన్

లోనో గెలుస్తుందనుకున్నసమయంలో కూడా అనుకోకుండా ఎనిమిదవ వికెట్ జంట రీస్–కాలింజ్ ప్రతిఘటించి నిలబడడంతో మళ్ళీ డ్రా అవుతుందేమోనన్న ఆశ న్యూజిలెండ్ క్రీడాకారులకు, పలువురికి కలిగింది.

నాలుగవ రోజు ఆటలో వలె, చివరి నిమిషాలలో ఆటలో కూడా స్పిన్నర్‌లకే అధిక్యత లభించింది. ఎనిమిదవ వికెట్ వెంకట రాఘవన్‌కు అప్పుడు కూడా పడి వుండక పోతే ఫలితం భిన్నంగా వుండి వుండేది. విశ్వనాథ్ అంతకుముందు పదిలి చేసిన క్యాచ్‌కి ఈ మ్యాచ్‌లో ఆశ్చర్యపడ్డ ఇండియన్ అభిమానులు కూడా చింతించి వుండేవారు.

అయితే క్రికెట్ ఆటలో ఏ బాల్‌కు ఏ నిమిషానికి ఏమి జరుగుతుందో ఎవరు చెప్పగలరు! అందువల్లనే క్రికెట్ ఆట అంత ప్రజాదరణ పొందిందేమో కూడా! ఏమైనా పాకిస్తాన్‌లో వలె ఇండియాలో కూడా న్యూజిలెండ్ జట్టు మొదటి టెస్ట్‌లోనే ఓడిపోయింది.

న్యూజిలెండ్ కెప్టెన్ గ్లెన్‌టర్నర్‌కు ఫలితం సహజంగానే నిరాశాపూరితమైనది. రెండు టెస్ట్‌లకు మాత్రమే కెప్టెన్‌గా నియమితులయిన ఇండియన్ కెప్టెన్ బేడీకి తిరుగులేని బలాన్ని చేకూర్చింది.

న్యూజిలెండ్ జట్టు బ్యాటింగ్‌కు టర్నర్ వెన్నెముక అయితే, ఇండియన్ బౌలింగ్‌కు బేడీ సారథి! రెండవ ఇన్నింగ్స్‌లో టర్నర్‌ను మొదట్లోనే బౌట్ చేసి విజయానికి మదన్‌లాల్ ప్రసన్నతో పోటీలో వెంకట రాఘవన్‌తన స్థానాన్ని ఈ టెస్ట్‌లో పదిలపరచుకున్నాడు.

వరుసగా ద్రాలే అంతమవుతున్న న్యూజిలెండ్–ఇండియా టెస్ట్ సీరీస్ ఈ సారియైన స్పష్టమయిన రూపానికి రావడానికి ఈ టెస్ట్ దోహదం చేస్తుంది. 18వ తేదీ నుంచి ప్రారంభమయిన రెండవ టెస్టులో రెండు జట్లు అధిక్యత కోసం హోరాహోరీగా పోరాడుతాయి. కాని న్యూజిలెండ్ మద్రాసు టెస్ట్ వరకు వేచివుండక తప్పదు.

టర్నర్ వరుసగా అయిదు టెస్టులలో ఇప్పటికి టాస్ కోల్పోయాడు. న్యూజిలెండ్ జట్టుకు ఆశాకిరణం టర్నర్! అతడు బ్యాటింగ్‌పైన నిలబడడం పైనే



బి. ఎస్. బేడీ

న్యూజిలెండ్ జట్టు ఏ విధంగా ఆధారపడి వుందో, అతనిని త్వరగా బౌట్ చేయడంపైనే ఇండియన్ స్పిన్నర్‌ల ప్రతిభ ఆధారపడివుంది. ఏ టెస్ట్‌లో అయినా ఫలితాన్ని నిర్ణయించేది ఈ బలుపే!

మరి టర్నర్ సాధారణమైన బ్యాట్స్‌మన్ ఏమీకాదు! అతడు ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లో ఇప్పటికే 60 సెంచరీలలో 24 వేలకు పైగా పరుగులు చేశాడు. ఎన్నోరికార్డులు నెలకొల్పాడు. కాని పాకిస్తాన్, ఆ తర్వాత ఇండియాలో ఇప్పటి బోటీలో అతడు బ్యాట్స్‌మన్‌గా కాని, నాయకుడుగా కాని ఇంకా రాణించవలసి వుంది.

ఇక ఇండియా విషయం చూస్తే, పలువురు క్రీడాకారులకు, కనీసం పలుగురికి సంతోషకరమైనది. చిన్నవయసులోనేఎన్నో రికార్డులు నెలకొల్పి భారత జట్టుబ్యాటింగ్‌కు మార్గదర్శకుడుగా వున్న గవాస్కర్ మాతృభూమిపై తన టెస్టులోనే తొలి సెంచరీ చేశాడు. ఈ టెస్ట్ ప్రారంభంచేయకముందే ఈ సంవత్సరానికి 666 పరుగులు చేసిన గవాస్కర్ చేయి పరుగులు పూర్తిచేయడానికి మరి 344 పరుగులు మాత్రం కావలసి వుంది. మొదటి టెస్టులోనే సెంచరీ చేయడంలో ఈ లక్ష్యాన్ని చేదుకొనే అవకాశాలు బాగా పెరుగయ్యాయి. ఈ ఏడాదిలో ఇంకా మూడు టెస్టులు ఆడే అవకాశం అతనికి వుంది! చెయి పరుగులే పూర్తిచేస్తే వెస్టిండీస్ బ్యాట్స్‌మన్ రిచర్డ్స్ ఈ ఏడాది సాధించిన ఈ ఘనత గవాస్కర్‌కు కూడా లభిస్తుంది. అతని కీర్తి కిరీటంలో మరొక తురాయి చేరుతుంది.

ఇక మద్రాసు అప్ స్పిన్నర్ వెంకట రాఘవన్ టెస్ట్‌లో పందివికెట్లు తీసుకున్న ఘనత ఈ టెస్ట్‌లోనే లభించింది. ఇంతకు ముందే ఇటువంటి ఘనత సాధించినవారు వినూమంకడ్ 44 టెస్ట్‌లలో 162 వికెట్లు, సుభాష్‌గుప్తా 36 టెస్ట్‌లలో 149 వికెట్లు, బిషన్‌సింగ్ బేడీ 45 టెస్ట్‌లలో 168 వికెట్లు. ప్రసన్న 39 టెస్ట్‌లలో 163 వికెట్లు, చంద్రశేఖర్ 37 టెస్ట్‌లలో 158 వికెట్లు.

పందకుపైగా వికెట్లు తీసుకున్నవారిలో పలుగురు ఇంకా టెస్ట్‌లలో కొనసాగుతూనే వుండడం గమనార్హం! వీరిలో 200 వికెట్లు తీసుకున్న ఘనతను చేరువగా బేడీ వున్నాడు! ఇప్పటికే అతను దాదాపు 180 వరకు చేదుకున్నాడు! న్యూజిలెండ్‌పై కాకపోతే ఇంగ్లండ్‌పై సీరీస్‌లో అయినా బేడీ అట్టి ఘనత నాదించడం కాయం! ఇండియన్ స్పిన్నర్‌ల అంతర్జాతీయ ఖ్యాతికి బేడీ చిహ్నం!

—ఎ. వి. ఆర్.

1976 నవంబర్ 21 ఆదివారం	1976 నవంబర్ 22 సోమవారం
శ్రీ నలనామ సంవత్సర కార్తీక బ॥ అమావాస్య రా॥ 8_41 వికాల సా॥ 4_36	శ్రీ నలనామ సంవత్సర మార్గశిర శు॥ పాడ్యమి: సా॥ 5_04 అనూరాధ: మ॥ 1_44
వర్జ్యం: రా॥ 8_08 నుంచి 9_32 వరకు	వర్జ్యం: రా॥ 7_49 నుంచి 9_08 వరకు

'ఇండియా ఎల్లప్పుడూ వ్యవసాయ దేశంగా వుంటుంది'

—ప్రధాని శ్రీమతి గాంధి ప్రకటన

జవహర్‌నగర్, నవంబరు 20—భారత దేశం ఎల్లప్పుడూ వ్యవసాయక దేశంగానే వుంటుందని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నిన్న చెప్పారు.

"అది మనమీద బలవంతంగా రుద్దినది కాదు. మన ప్రయోజనాల దృష్ట్యా మనం ఎన్నుకొన్నది" అని ఇక్కడ పశువైద్య కళాశాల భవనాల సముదాయాలకు శంకుస్థాపన చేస్తూ ప్రధాని చెప్పారు.

దేశంలోని వివిధ ప్రాంతాలలో అనావృష్టి, వరదలు వచ్చినప్పటికి, గత కొద్ది సంవత్సరాలలో వ్యవసాయ ఉత్పత్తిలో దేశం ఎంతో అభివృద్ధి సాధించిందని శ్రీమతి గాంధి చెప్పారు. వ్యవసాయ విశ్వవిద్యాలయాలు తాము అభివృద్ధిచేసిన కొత్త పాంశేకర వద్దతులను, భావాలను పన్నకాదు రైతులకు కూడా అందజేయడం వల్లనే అది సాధ్యమైందని ఆమె అన్నారు. అయితే, ఈ విషయంలో చేదు వలనింది యింకా చాలా వుందన్నారు.

తమ విద్యార్థులకు విజ్ఞానాన్ని గరపడమే కాకుండా వ్యవసాయ విద్యాలయాలు తమ విజ్ఞానాన్ని వ్యవసాయ దారులతో పంచుకొనే వైఖరిని అలవర్చుకునేటట్టు చేయాలని ప్రధాని అన్నారు.

వ్యవసాయ విద్యలో పశుగణాభివృద్ధి విషయానికి ప్రముఖ స్థానం యివ్వాలని ఆమె చెప్పారు.

ఈశాన్య ప్రాంత రాష్ట్రాల గవర్నర్ శ్రీ ఎల్.పి. సింగ్ కూడా సభలో ప్రసంగించారు.

ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచి అస్సామ్ పొరుగు రాష్ట్రాల అభ్యర్థులకు అదనపు సీట్లు కల్పించడానికి అస్సామ్ వ్యవసాయ విశ్వవిద్యాలయానికి ఈశాన్య ప్రాంతమండలి 25 లక్షల రూపాయలు గ్రాంటుగా యిచ్చినట్టుగా శ్రీ సింగ్ తెలియజేశారు.

అవినీతి ఆరోపణపై ఇద్దరు ఉద్యోగుల అరెస్టు

విశాఖపట్నం, నవంబరు. 20—అవినీతి నిరోధక శాఖ అధికారులు విశాఖజిల్లా సబ్బవరంలో ఒక సబ్‌ఇన్‌స్పెక్టరును గత 7వ తేదీన ఒక నిందితుని వద్దనుంచి లంచం తీసుకొంటుండగా పట్టుకొన్నారు.

శ్రీకాకుళం గవర్నమెంటు ఆస్పత్రిలోని ఒక డాక్టరును కూడా ఒక రోగివద్దనుంచి 50 రూపాయలు లంచం తీసుకున్నాడన్న ఆరోపణపై ఈ నెల 9న అరెస్టు చేశారు.

శ్రీ ఎస్. చక్రవర్తి తిరుపతి ఆగమనం

తిరుపతి, నవంబరు 20—హిమాచల్ ప్రదేశ్ గవర్నరు శ్రీ ఎస్. చక్రవర్తి, ఆయన కుటుంబసభ్యులు నిన్న మద్రాసు నుంచి కారులో ఇక్కడికి వచ్చారు.

ఆయన నేటి ఉదయం వెంకటేశ్వర దేవాలయంలో పూజలు జరిపి నేడు తిరిగి మద్రాసు వెళ్ళారు.

కేరళలో హరిజనులకు మరింత అధిక సంఖ్యలో సహకార సంఘాల సభ్యులుగా నమోదు చేయడానికి తీవ్ర కృషి జరుగుతున్నట్టు తిరువేంద్రం వార్త.

పామర్రుప్రాంతంలో తుపాను దెబ్బతిన్న పొలాల పరిశీలన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

పామర్రు, నవంబరు 20—కృష్ణా జిల్లాలో ఇటీవల సంభవించిన తుపానువల్ల పామర్రు, పరిసర గ్రామాలలో సంభవించిన నష్టాన్ని, రైతుల ఇబ్బందులను తెలుసుకోవడానికి శాసనసభ్యులు శ్రీ కతారి సత్యనారాయణరావు, ఆర్. డి. ఓ. శ్రీ వి. ఎస్. శంకర నారాయణ, తహసీల్దారు శ్రీ వెంకటేశన్, గుడివాడ ఇన్‌చార్జి బి. డి. ఓ. శ్రీ ఎస్. రంగారావు, పంచాయతీ విస్తరణాధికారి శ్రీ పల్లికొడ్డున రావు, పామర్రు, కురుమద్దాలి, కనుమూరు గ్రామాలలో మొన్న పర్యటించారు.

కనుమూరులో పంచాయతీ సర్పంచ్ శ్రీవెల్లింకి హనుమంతరావు, ఉపసర్పంచ్ శ్రీ బొందరపాటి లీలాకృష్ణారావు రైతుల ఇక్కట్లను అధికారులకు, శాసనసభ్యునికి వివరించారు.

పొట్టివరివంగడాలు 20 నుంచి 40 శాతం దిగుబడి తగ్గుతుందని, అక్కడ్నుంచి కూడా ఎదా పెదా పడిపోయినందున కోత సమయంలో గింజ రాలిపోతుందని, ముప్పేరి, పల్లగుణ మొలకెత్తుతున్నాయని శాసనసభ్యుడు శ్రీ కతారి సత్యనారాయణ రావు అధికారులకు వివరించారు

చీరాల తాలూకాలో భారీ వర్షాలు: వరికి తీవ్రనష్టం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

చీరాల, నవంబరు 20 — చీరాల తాలూకాలో 16వ తేదీ రాత్రి నుంచి ఎడతెరపి లేకుండా వర్షాలు కురవడంవల్ల ప్రత్తి, వరి పైర్లకు తీవ్రనష్టం కలిగింది.

కమ్మవారిపాలెం నుంచి ఇక్కడకు వచ్చిన యువజన కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ మున్నంగి వెంకటరావు పత్రికలవారితో మాట్లాడుతూ రమణయ్యపాలెం, దాని చుట్టు ప్రక్కల ఏడు గ్రామాలు జలమయమైనాయని, రోడ్డు కమ్యూనికేషన్‌లు లేవని చెప్పారు.

రమణయ్యపాలెం ఎంబంగ్ స్కీమ్ కింద మూడు వేల ఎకరాలు ఏరుగుల లోతు నీటిలో వున్నట్టు ఆయన చెప్పారు.

రొంపేరు ముంగు కాలువ పొంగినది. రొంపేరు ప్రాంతంలో వరి పొలాలు మూడు అడుగుల లోతు నీటిలో వున్నాయి.

చీరాల నుంచి ఒంగోలుకు, పడుచూరు నుంచి ఇంకొల్లుకు రోడ్డుకమ్యూనికేషనులు విచ్ఛిన్నమైనాయి.

చీరాల ప్రధాన వీధులు, పల్లపు ప్రాంతాలు జలమయమైనాయి.

సినీ నటుడు శ్రీ శోభన్‌బాబుకు "నటభూషణ" బిరుదు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రాజమండ్రి, నవంబరు 19— ఆంధ్రప్రదేశ్ అవతరణ ద్విదశాబ్ద్యుత్సవాల సందర్భంగా ప్రముఖ తెలుగు సినీనటుడు శ్రీ శోభన్‌బాబుకు రాజమండ్రి పురపాలక సంఘం "నటభూషణ" బిరుదును ఇచ్చి సత్కరించింది.

పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ చల్లా అప్పారావు అధ్యక్షతనమొన్నరాత్రిఇక్కడ జరిగిన ఒక కార్యక్రమంలో శ్రీ శోభన్‌బాబుకు ఈ బిరుదును ప్రదానం చేశారు.

మునిసిపల్ ఇంజనీర్ శ్రీ జి. వి. నారాయణరావు స్వాగతం పలికారు.

సన్మాన పత్రాన్ని మునిసిపల్ కమీషనర్, స్పెషల్ ఆఫీసర్ శ్రీ ఎ. సుబ్బారావు చదివారు.

శ్రీ రౌతుతాతాలు శోభన్‌బాబుకు నూతన వస్త్రాలను బహూకరించారు.

కార్యక్రమంలో శ్రీ మేడూరి సత్యనారాయణ, ఎ. సి. వై. రెడ్డి, పోతుల వీరభద్రరావు పాల్గొన్నారు.

తనకు జరిగిన సన్మానానికి శ్రీ శోభన్‌బాబు ఉచిత రీతిన కృతజ్ఞతలు తెలియజేశారు.

పట్టణ ప్రణాళిక అధికారి శ్రీ జి. బసవేశ్వరరావు వందన సమర్పణ చేశారు.

జనవాక్కం

ఆగుతున్న రైలుకారు

అక్టోబరు ఒకటవ తేదీనుంచి మారిన కొత్త టైం టేబుల్ ప్రకారం ఆర్.సి. 17వ రైలు కాదు కాదేపల్లిగూడెం నుంచి 15_15 గంటలకు బయలుదేరి రాజమండ్రికి 17_00 గంటలకు చేరుతున్నది. అంతకు క్రితం అది నిడదవోలు నుంచి రాజమండ్రి వరకు వుండేది. నిడదవోలు నుంచి వచ్చేటప్పుడే అది కిక్కిరిసిన జనంతో వచ్చేది. అటువంటిది ఆ రెండు స్టేషన్లలోనే గూడెం నుంచి వస్తున్నది. ఏ రోజుకారోజు ఎక్కడో ఆక్కడ ఆగిపోతున్నది. ముఖ్యంగా నిడదవోలు రాజమండ్రిల మధ్య వారానికి రెండు మూడు సార్లయినా జనం ఎక్కువ అవడంవల్ల బండి కదలడంలేదు. ప్రయాణీకులు ముఖ్యంగా చంటి పిల్లలతో వున్న స్త్రీలు నానాబాధలు పడుతున్నారు. రైల్వే అధికారులు వెంటనే ఈ రైలు కారును తీసివేసి బాగులో నడిచే మామూలు బండిని వేస్తారని ఆశిస్తున్నాను.

లంకపాని వెంకట నారాయణ,
మల్లవరం, పశ్చిమ గోదావరి.

పొగతకమూరు చెరువు

ప్రకాశం జిల్లా దర్శి తాలూకాలో పర్శా కేంద్రమైనే పొగతకమూరులో పి.డబ్ల్యు.డి చెరువు వున్నది. దీని కింద అయిదు గ్రామాల వారికి సుమారు అయిదు వందల ఎకరాల వరి పండే భూమివున్నది. ఈ చెరువుకు రెండు మైళ్ళ దూరానకల వాగునుంచి నీటి సరఫరా కాలవ వున్నది. వాగుకు ఆనకట్ట కట్టి సుమారు 15 సంవత్సరాలు అయినది. కాలక్రమాన ప్రవాహం వలన కొట్టుకొనివచ్చే ఇసుక ఆనకట్ట ఉపరిభాగంవరకు చేరి వేసినది. అందువలన వాగు ప్రవాహం అంతా దొర్లిపోతున్నది.

కాల్వకు ఇరువైపుల గండ్లుపడి ప్రక్కపొలాలనుంచి పట్టి కాలవలోకివచ్చి కాల్వ పూడిపోయినది. అందువలన అసలే వర్షపాతం తక్కువగా వున్న ఈ ప్రాంతంలో, చాలా అరుదుగా వచ్చే వాగు ప్రవాహం కూడా చెరువుకు రాక వృథాగా పోతున్నది. అందువలన గత నాలుగైదు సంవత్సరాలుగా చెరువుకింద వరి ఎండిపోవడంకాని దెబ్బతినడంగాని మామూలు అయిపోయింది.

ప్రభుత్వంవారు వెంటనే తగువర్షతీసికొని ఈ చెరువు కాల్వను, ఆనకట్టను బాగుచేయించి ఈ ప్రాంతం పేదరైతులను కాపాడవలసిందిగా ప్రార్థిస్తున్నాను.

గంగిరెడ్డి ఓబులరెడ్డి.
ఒంగోలు.

పాలనా యంత్రాంగం సత్వర వికేంద్రీకరణకు చర్యలు

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 20— పరిపాలనా యంత్రాంగాన్ని సత్వరమే వికేంద్రీకరించి, త్వరితగతిన నిర్ణయాలు తీసుకోడానికి తర్కబుగ్గ కొంటున్నట్టు రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. భగవాన్‌దాస్ నిన్న విలేకరులకు చెప్పారు.

ఇందుకుమిత్తం నియమించిన మూడు సంఘాలు చేసిన వివిధ సిఫారసులను ప్రభుత్వం ఆమోదించిందని కూడా ఆయన వెల్లడించారు.

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన ఏర్పడిన సంఘం పబ్లిక్ వర్క్సుకు శాఖకు సంబంధించినట్టిది. ఇకముందు కాంట్రాక్టు విషయాలలో ప్రభుత్వ పాత్ర కాంట్రాక్టర్లకు మధ్యవర్తిగా సంబంధాలు వుంటాయి. పనులు సత్వరం జరగడానికి అనువుగా, చీఫ్ ఇంజనీరు మొదలు క్రిందిస్థాయివరకు ఎక్కడికక్కడే నిర్ణయాలు తీసుకొనే అధికారం ఇస్తారు. పెద్ద పనులలో టెండర్ రేట్లకు మించి కాంట్రాక్టర్లు నూచిస్తే, ఆ పనులకు సంబంధించిన చీఫ్ ఇంజనీర్ మరి ఇరువురు చీఫ్ ఇంజనీర్లు, ఆర్థిక సలహాదారుతో కూడిన సంఘం ఆ విషయాన్ని పరిశీలించి, ప్రభుత్వానికి నిర్ణయాన్ని తెలియచేస్తుంది.

ఆర్థికశాఖ కార్యదర్శి అధ్యర్యాన ఏర్పడిన సంఘం తన సిఫారసులో ఇకముందు ఆర్థిక సంబంధమైన విషయాలపై నిర్ణయాలను, ప్రతిసారి అవి ఆర్థికశాఖ కార్యదర్శి వరకు రానక్కరలేకుండా, కార్యదర్శి నుంచి అన్ని స్థాయిలలో ఆ నిర్ణయాలు గైకొనవచ్చునని అన్నది.

ప్రభుత్వ అదనపు ప్రధాన కార్యదర్శి అధ్యర్యాన ఏర్పడిన సంఘం పరిపాలనా సంస్కరణలను సూచించింది.

రద్దు అవుతున్న రెవిన్యూబోర్డుస్థానంలో ప్రత్యామ్నాయ వ్యవస్థను ఏర్పరచే కార్యక్రమం పూర్తికావస్తున్నదని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి చెప్పారు.

యూత్ కాంగ్రెసు ఆటల పోటీలు

జవహర్‌నగర్, నవంబరు 20—అఖిలభారత యూత్ కాంగ్రెసు ప్రథమ ఆటల పోటీలను పూనేలో ఏర్పాటు చేయాలని మహారాష్ట్ర యూత్ కాంగ్రెసు నాయకుడు శ్రీ సురేష్ కల్మాడి నిన్న కోరాడు.

ఆ విధంగా ఆటల పోటీలు జరపాలని శ్రీ సంజయ్ గాంధి మొన్న హర్షాతిరేకంతో చెప్పారు.

ప్రధాని నిర్ణయం పట్ల మేఘాలయ నాయకుల హర్షం

జవహర్‌నగర్, నవంబర్ 20—భారతీయ కాంగ్రెసులో అఖిలపక్ష కొండజాతి నాయకుల వలస సభ్యులు చేరడానికి అనుమతిస్తూ ప్రధాని చేసిన నిర్ణయంపట్ల ఎ. ఐ. సి. సి. మహాసభకు హాజరైన మేఘాలయ ప్రతినిధివర్గం నిన్న హర్షం వెలిబుచ్చింది.

శ్రీమతి

—బాలి



కొత్త ఇంగ్లీషు పుస్తకం

రాజకీయాలతో మతం ముడి

రాజకీయాలంటేనే కల్మషం, మతం సాధారణంగా దుష్టమైనది. ఈ రెండూ పర్యవసానం కరిసినా, భయంకర పరిణామాలనే సృష్టిస్తాయి. 1947కి పూర్వం, తరువాత కూడా భారతదేశంలో ఈ రెండింటి కలయికవల్ల కొన్ని లక్షల మంది ప్రజలు నాశనమైనారు. అనేక లక్షల మంది ఎన్నో బాధలకు గురైనారు. దీనికి గురైనవారిలో మన యుగానికి చెందిన మహా పురుషుడు మహాత్మా గాంధి ఒకరు. మరొక ఉదాహరణ యివ్వాలంటే, శ్రీలంకలో అక్కడి ప్రధాని శ్రీ బండార నాయకే కూడాదానికి బలైపోయారు.

హిందూమతం రాజకీయాలలో జోక్యం కల్పించుకోవడం చెదురుమదురుగానే జరుగుతూ వుంటుంది.

అయితే, శ్రీలంకలో బౌద్ధమతానికి జాతీయ జీవితంపై గట్టిపట్టు వున్నందువల్ల అక్కడ అది తరచుగా రాజకీయాలలో జోక్యం చేసుకోవడం జరుగుతున్నది. డాక్టర్ డుర్బిన్ పర్విస్ ప్రచురించిన పుస్తకంలో ఈ జోక్యంవల్ల కలిగే చెడుగులు, వాటి చరిత్రను గురించి ఎంతో పరిశోధన సంపూర్ణం వివరించడం జరిగింది.

ఇటీవలి కాలంలో భారత దేశంలో బౌద్ధ మతానికి ఒక విధమైన ప్రాధాన్య చేకూరింది.

తథాగతుని బోధన దన్నత్యాన్ని గురించి ఆలోచనలు, హర్షము చెందినారు చేసిన ప్రచారం, సాంచి, అమరావతి, లజంతా, ఇంకా అనేక కేంద్రాలలోని బౌద్ధకళా సంస్కృతులు, ఎక్సిబిట్ అర్నాల్డ్ ప్రాసిన "ఆసియా జ్యోతి" అన్న బౌద్ధ ప్రశస్తి గేయం— ఇవన్ని బౌద్ధమతం ప్రతిష్ఠను ఇనుమడింప చేశాయి. కాని, అల్ప సంఖ్యాకులనే ఈనాటి బౌద్ధమతం కూడా తన స్థానపరిధి ఆశయాలకు అనుగుణంగాలేదు. తన మౌలిక స్వరూపానికి అది విభిన్నరూపంలో వున్నది.

బౌద్ధమతం ఏ విధంగా వికృతరూపం ధరించింది? డాక్టర్ డుర్బిన్ పర్విస్ పుస్తకం తెలియజేస్తున్నది. "బౌద్ధ సంఘం"లో జరిగే తతంగాలు, అందుప్రీతి ఎలా చోటు చేసుకున్నవో ఈ పుస్తకం వివరిస్తున్నది.

బౌద్ధ భిక్షువులు ఎన్నికల రాజకీయాలలోను, ప్రభుత్వ విధాన నిర్ణయ వ్యవస్థలలోను జోక్యం చేసుకుని, ఒత్తిడి తీసుకువస్తారని, తమ అభిప్రాయాన్ని బలపరచుకొనడానికి ప్రదర్శనలు వగైరా కూడా చేయిస్తారని డాక్టర్ పర్విస్ తమ గ్రంథంలో పేర్కొన్నాడు. ఈ బౌద్ధ సంఘానికి ఆర్థిక పైన పునాది వున్నదని, అందువల్ల వారికి స్వప్రయోజన సాధనాకాంక్ష ఏర్పడిందని ఆమె పేర్కొన్నారు.

ఆసియాలోని వివిధ దేశాలలో మతం ఎలాంటి పాత్రను నిర్వహిస్తున్నదో ఆమె పేర్కొన్నారు. లాటిన్ అమెరికాకు సంబంధించిన ఉదాహరణలు కూడ

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము—నీటి పారుదల విద్యుత్‌శక్తి శాఖ

సూపరింటెండింగ్ ఇంజనీరువారి కార్యాలయము—నెల్లూరు సర్కిల్, నెల్లూరు—3

చిట్ టెండరు నోటీసు నెంబరు 35/76-77

కాంట్రాక్టు పద్ధతి : లంప్సమ్

నీలు చేసిన టెండర్లు యీ క్రింద కనపరచిన తరగతులలో జి. ఓ. నెం. 1077 పి.డబ్ల్యు.డి. తేదీ 10-7-1967 ప్రకారం రిజిష్టరు కాబడిన కాంట్రాక్టర్ల వద్ద నుండియు, మరియు ప్రసిద్ధిగాంచిన కాంట్రాక్టు సంస్థల నుండియు ఈ దిగువ కనపరచిన పనులకుగాను నెల్లూరు సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీరు నీటిపారుదల శాఖ, నెల్లూరువారిచేగాని లేక వారిచేత నియమించబడిన అధికారిచేగాని క్రింద సమోదు పరచిన తేదీలో సాయంకాలము 3 గంటల వరకు తీసుకొనబడును. అదే రోజున సాయంకాలము గం. 3-30 నిమిషములకు దరఖాస్తుదారుల సమక్షమునగాని వారి అనుమతి పొందిన ప్రతినిధుల చేరువనగాని తెరువబడును.

క్రమ సంఖ్య	పని పేరు	తరగతి	టెండరు డాక్యుమెంట్ నెం. మరియు ఖరీదు	టెండరు తీసుకొనే కాలము	టెండరు డాక్యుమెంటు అమ్మే కాలము	దరఖాస్తులు స్వీకరించే తేదీ	టెండరు దరు సమర్పించు రుసుము	స్థిర పరిపూర్తి కాలము
(1)	(2)	(3)	(4)	(5)	(6)	(7)	(8)	(9)
1.	నెల్లూరు జిల్లా—కావలి తాలూకా తీమవరప్పాడు గ్రామం, బందెళ్ళ వాగుకు అడ్డముగా బంగారక్క చెరువు నిర్మించుట.	1, 2 మరియు 3	రు. 52/-	31-12-76	23-12-76 నుండి 28-12-76	22-12-76	రు. 6,000/-	ఒక్క సంవత్సరము మాత్రము
2.	నెల్లూరు జిల్లా—కావలి తాలూకా అదిమూర్తిపురం గ్రామం దగ్గర క్రొత్త చెరువును అభివృద్ధి పరచుట.	—డిట్టో—	—డిట్టో—	—డిట్టో—	—డిట్టో—	—డిట్టో—	2,200/-	కొమ్మిది నెలలు మాత్రము

1. టెండరు సూపరింటెండింగు ఇంజనీరు వారి కార్యాలయము వద్ద తీసుకొన్న పత్రములలోనే దాఖలు చేయవలయును. ఇతర పత్రములలో స్వీకరింపబడవు. టెండరు పత్రములు ఖరీదు చెల్లించి సదరు చలానా దరఖాస్తుతో జతపరచి సూపరింటెండింగు ఇంజనీరు, ఐ అండ్ పి.డి. నీటి పారుదల శాఖ నెల్లూరు సర్కిల్, నెల్లూరువారికి పంపవలయును. టెండరు పత్రములు పోస్టు ద్వారా పంపబడవు. టెండరు పత్రములు కావలసిన వారు స్వయముగా సూపరింటెండింగ్ ఇంజనీరు వారి కార్యాలయము ద్వారా పై సదరహరించిన విధముగా ఆయా తేదీలలో పొందవచ్చును. టెండరు పత్రములకై వచ్చు దరఖాస్తులు, నిర్ణీత కాలము తరువాత సాధారణముగా అంగీకరింపబడవు.

2. టెండరు డాక్యుమెంట్ల ఖరీదు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ యే ఖజానాలో, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, నీటి పారుదల శాఖ విభాగము, నాన్ డివిజను నెల్లూరు వారిపేర యీ క్రింద కనపరచిన హెడ్‌ఆఫ్ అకౌంటులో చెల్లించవలెను. 882 కాప్ రెమిటెన్స్ పి.డబ్ల్యు.డి. III అదర్ రెమిటెన్సెస్ సదరు రొక్కము ఏ పరిస్థితులలోను తిరిగి ఇవ్వబడదు.

3. చీఫ్ ఇంజనీరు, చిన్న తరహా నీటి వనరులు వారి దగ్గర రు. 50,000/- డిపాజిట్టు చేసినటువంటి కాంట్రాక్టర్లు మాత్రము కనపరచిన ధరావతులో 2/3వ వంతు మాత్రము చెల్లించిన చాలును.

4. నెల్లూరు సర్కిల్—సూపరింటెండింగ్ ఇంజనీరుగారు పై పనులకు వచ్చిన టెండరుగాని లేక మొత్తము టెండర్లుగాని త్రోసి పుచ్చుటకు పూర్తి హక్కు కలిగియుండును.

5. చీఫ్ ఇంజనీరు—చిన్న తరహా నీటి వనరులు వారి దగ్గర రూ. 50,000/-డిపాజిట్టు చేసినటువంటి కాంట్రాక్టర్ల బిల్లుల నుండి 3-1/2 శాతము చొప్పుననూ, ఇతర కాంట్రాక్టర్ల నుండి 8-1/2 శాతము చొప్పుననూ తదుపరి ధరావతు పట్టుకొనబడును.

సం. కె. వి. రామమోహన్,
సూపరింటెండింగ్ ఇంజనీరు, ఐ అండ్ పి. డి.,
నెల్లూరు సర్కిల్—నెల్లూరు.

3334 M/5-11-76

ఉచితము! ఉచితము!

తెల్లమచ్చలు

అన్నిరకాల మచ్చలను ఎదుర్కొంటున్న మా ప్రఖ్యాత మందు అయిదు రోజులలో మీ మచ్చను త్వరలోనే తొలగించి మీ మూలరంగు పొందును. ప్రధానమునిమిత్తం ఒక పిశాచమందు ఉచితంగా పంపబడును వెంటనే వ్రాయండి వివరాలకు.

BHARAT AYURVEDASHRAMA
P. O. Katri Sarai (Gaya)

వర్గీకృత ప్రకటనలు

పుస్తకములు

1. గ్రామ మునసబు పరీక్ష దర్శణము 1. 2 భాగములు వెల: రు. 8-00
2. గ్రామ కరణము పరీక్ష దర్శణము 1. 2 భాగములు వెల: రు. 8-00
3. కర్నూల్ మంత్రి వెల: రు. 5-00

పై పుస్తకములకు పోస్టేజి అదనం.
బాల సరస్వతీ బుక్ డిపో, మద్రాసు-1

ఏజంట్లు కావలెను

3 సంవత్సరములలో కావుకు వచ్చే హైబ్రిడ్ కొబ్బరి పిలకలకు ఆంధ్రప్రదేశ్ లోనూ, కర్నాటక స్టేట్‌లోనూ సమర్థులైన కమీషన్ ఏజంట్లు కావలెను. వివరములకు వెంటనే వ్రాయండి.

Gemini Nursery
Madras-35

ప్రకటన

నా వగైరాలు మూచవరంలో ఆర్. ఎస్. నెం. 11/1 బ్లాకు నెం. 8వ వార్డు నెం. 16 గల భూమి ఎ. 6-90 సెంట్లు వున్నది. సదరు స్థలాన్ని శ్రీ సుంకర వెంకటప్పయ్య చౌదరిగార్కి ఎటువంటి హక్కు లేనప్పటికి, సదరు స్థలమును అమ్ముటకు ప్రయత్నించుచున్నారని తెలియుచున్నది. అట్లు అమ్మడానికి ప్రయత్నించినవారు, కొనే వారు నష్టపడగలరని ఇందుమూలముగా తెలియజేయడమైనది. నాకు కలిగే నష్ట కష్టములకు వారే బాధ్యులని కూడా తెలియజేయడమైనది. ఇట్లు,

సయ్యద్ హమీద్ అలీ,
మసీదు వీధి, అరండల్ పేట,
విజయవాడ-2.

పడిపోయిన వరిచేలు, రాలిపోతున్న గింజలు

—గుడివాడ తాలూకాలో దయనీయ స్థితి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గుడివాడ, నవంబరు 20—గుడివాడ, కైకలూరు, బందరు తాలూకాలలో అధిక వర్షాలవల్ల హెచ్చు దిగుబడినిచ్చే వరి పైర్లు మొలకెత్తాయి. అదే విధంగా అనేక పల్లపు ప్రాంతాలలో పడిపోయిన వరిపైర్లపైన నీరు ఉండడం వల్ల కంకులు నీటిలో నాని పోయి, వరిగడ్డి కుళ్ళిపోయే పరిస్థితి ఏర్పడింది.

ఇప్పటికే చాలా ప్రాంతాలలో రెండవ పైరు పిత్తులు జల్లి, కోత కోశారు కోసిన పనలు నీటిలో తేలిపోతున్నాయి కోసిన చేలలోను, కోయనిచేలలో కూడా రెట్టింపు కంకులనుంచి రాలిపోయే ప్రమాదం ఎక్కువగా వున్నదని, దానివల్ల నష్టం ఎంత వస్తుందో అంచనా వేయలేమని రైతు ప్రముఖులు "ఆంధ్రజ్యోతి" విలేకరితో అన్నారు. నాల్గవ తేదీన వచ్చిన తుపానుకు గురైన రైతాంగం తేరుకుని, కోతలు ముమ్మరంగా కోస్తున్న సమయంలో ఈఅధిక వర్షాలవల్ల ఏమిచేయాలో దిక్కుతోచక అయోమయస్థితిలో పడ్డారు. ఎవరిని ఏమి అడిగినా, "మాకు ఇంకేమున్నదిగా" అని దీనస్థితిలో పెద్ద రైతు దగ్గర నుంచి బక్క రైతు వరకు వాపోతున్నారు.

"ఈ వర్షాలకంటె తుపాను దెబ్బే కొంత నయం. వర్షాలు వచ్చి వున్నదాన్ని పూర్తిగా పాట్టను పెట్టుకున్నాయి. దానికితోడు కొత్త కూలీల సమస్య. వీరిని ఎలా పోషించాలో తెలియడంలేదు. గ్రామ గ్రామాన వందలాది కూలీలు వున్నారు.

వారిని పోషించే బాధ్యత రైతుకు మితిమీరిన భారంగా వున్నది. వాడు పెడితే వ్యవసాయపు పనులు సాగవు. పనులు తిరగపేయాలి. పల్లపు ప్రాంతాలలోని నీటిని తోడాలి. కోయకుండా మిగిలివున్న దాన్ని కోయాలి. ఈ కూలీలందరువుంటేనే ఈ పని సాగుతుంది. రైతుకు అధిక వర్షంవల్ల అధిక వ్యయమే కాకుండా రెండవపైరుగా జల్లిన విత్తనాలు సర్వనాశనమై పోయాయి.

కొద్దిరకాల విత్తనాల ధర హెక్టాలలో రెట్టింపు అయింది దానికి పెద్ద రైతులు కూడా గిజగిజ లాడిపోతున్నారు" అని రైతులు అంటున్నారు.

ప్రభుత్వం లెవీ అయినా తప్పనిసరిగా ఇస్తే బాగుంటుందని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

అది అయినా కొంతవరకు ఒకరకమైన సంతృప్తి కలిగిస్తుంది. ఈ సంవత్సరం వర్షాలు పడవలసిన కాలంలో వర్షాలు పడకపోగా, అని అకాల లేకాలంలో పడి, అన్ని రకాలుగా రైతాంగానికి తీవ్రమైన దెబ్బతగిలింది.

శ్రీ పిన్నమనేని విజ్ఞప్తి

కృష్ణాజిల్లా పరిషత్తు మాజీ చైర్మన్ శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు ఒక ప్రకటన చేస్తూ కృష్ణాజిల్లాలో అధిక వర్షాలవల్ల రైతాంగానికి తీరని నష్టం వాటిల్లిందని, ప్రతిరైతు అనేక విధాల నష్టపడ్డాడని జల్లిన విత్తనాలుపూర్తిగా నాశనమైనాయని, నష్టంఇప్పుడే అంచనా వేయడం కష్టసాధ్యమని, ప్రత్యేకంగా తూర్పు కృష్ణాజిల్లా ఎక్కువగా మునక దెబ్బకు గురి అయిందని, పంటచేలలో నీరు పొంగుతున్నదని అన్నారు. ఇలాంటి పరిస్థితులలో మురుగు నీటి పారుదలకు సత్వరం ఏర్పాట్లు చేయాలని, రైతులకు లెవీ శిస్తు రెమిషన్ యివ్వాలని, ప్రభుత్వం అన్నివిధాలా రైతును ఆదుకోవాలని ఆయన కోరారు. నష్టపడిన రైతులకు ఆయన తమ సానుభూతి తెలిపారు.

'భూమిశిస్తురెమిషన్ ప్రకటించాలి'

శ్రీ యడ్లపాటి వెంకటరావు విజ్ఞప్తి

తెనాలి, నవంబరు 20— తుపాను, దుర్భిక్షంవంటి ప్రకృతి పై పర్యాయాలు నుంచి రైతులను కాపాడడానికి వంటల, ఎకువుల ఖీమా పథకాన్ని ప్రవేశపెట్టాలని శాసనసభ్యుడు శ్రీ యడ్లపాటి వెంకటరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఇటీవల కురిసిన భారీ వర్షాలవల్ల నష్టపడిన ప్రాంతాలలో బకాయి వసూళ్ళను వాయిదా వేయాలని, వ్యవసాయ పనులకు ఉదారంగా ఎరువతి సదుపాయాలు కల్పించాలని కూడా ఆయన కోరారు.

ఈ వర్షాలవల్ల కోతలు కోసిన చేలలో పనలు నీటిలో తేలియాడుతున్నవని, నన్నారు. మార్కెటింగ్ రైతులకు ప్రభుత్వం సత్వరమే సహాయం అందజేయాలని శ్రీ యడ్లపాటి వెంకటరావు ఆ ప్రకటనలో కోరారు.

కమిటీ వేయాలని విజ్ఞప్తి

విజయవాడ, నవంబరు 20—యువాను ఫలితంగా ఈ నెల మొదటివారంలో కృష్ణాజిల్లాలో పంటలకు జరిగిన నష్టాన్ని అంచనా వేయడానికి ఒక కమిటీని వేయాలని విజయవాడ సిటీకాంగ్రెసు ఉపాధ్యక్షుడు శ్రీ నక్కా కోటి సూర్యప్రకాశరావు చౌదరి ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

చల్లపల్లి ప్రాంతంలో భారీగా నష్టాలు

చల్లపల్లి, నవంబరు 19— కడచిన మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల వల్ల కృష్ణాజిల్లా చల్లపల్లి పరిసర గ్రామాలలో వరి, చెరకు పైర్లకు మున్నెన్నడు కనీవినీ ఎరుగని రీతిలో నష్టం వాటిల్లినదని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ రైతాంగాన్నితమే అదుకోవలసినదిగా చెరకు అభివృద్ధి సంఘం అధ్యక్షులు శ్రీ కోనేరు ప్రభాకరరావు ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు.

చిర్ణ వ్యాధులకు ఉత్తమ సిద్ధ వైద్యం!

హస్త ప్రయోగం, అంగము చిన్నదై అవసర కాలమందు అసంతృప్తి, శుక్లస్కలనము, నపుంసకత్వము, హెర్నియా, చర్మవ్యాధులు, పోస్టు ద్వారా కూడా వైద్యం చేయబడును.
పలితీలము (బుర్దు), మూత్ర వ్యాధులు ఆపరేషన్ లేకుండా రండి.

డా॥ దేవర, ఫోన్ 551,
మారాడి గుడి వద్ద, తెనాలి.
బ్రాంచి: 9-డి కిరోలీ స్ట్రీట్, మద్రాసు-17.

ఫోను : 50397
56005

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్

(రాష్ట్ర ప్రభుత్వ యాజమాన్యము కలది)

'గృహకల్ప'
యం. కె. రోడ్
హైదరాబాద్—500 001

నోటిఫికేషన్

ప్రొడ్యూసర్ల అప్రూవుడ్ లిస్టులో నమోదు అయ్యేందుకు ఆహ్వానం

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్, హైదరాబాద్ వారిచే నిర్మించదలచుకున్న డాక్యుమెంటరీలు మరియు న్యూస్‌రీళ్ళు ప్రొడక్షన్ చేయ ఆసక్తిగల ప్రొడ్యూసర్లందరూ పూర్తివివరాలతో వారి దరఖాస్తులు 25-12-76 తేదీవరకు లేదా అలాపుగాని మేనేజింగు డైరెక్టరుకు చేరునట్లు పంపవలసినదిగా కోరడమైనది. ఇతరవిషయాలతో పాటు పూర్తిపాస్టలు చిరునామా మరియు లోగడవారు నిర్మించిన సినిమాల వివరాలు స్వంత కెమెరాలాంటి ఎక్విప్‌మెంట్ వివరాలు, యూనిట్‌యొక్క వివరాలు మరియు యూనిట్‌లోని సభ్యులకు అనుభవము వగైరాలు తెలియవర్చాలి.

మేనేజింగ్ డైరెక్టర్

మండపాక గ్రామ పంచాయితీ

టెండరు నోటీసు

Roc No 359/76 Dt 19-11-76

ఎల్బీసు గోదావరి జిల్లా తణుకు తాలూకా మండపాక గ్రామ పంచాయితీకి కావలసిన ఈ దిగువ సామాన్లు సప్లయి చేయుటకు ది 1-12-76 వ తేదీ సాయంత్రం 4 గంటల వరకు టెండర్లు తీసుకొనబడి అదే రోజు హాజరైన టెండరుదార్ల సమక్షములో సదరు టెండర్లు గం 4.30 లకు తెరువబడును. ఇతర వివరములు ఆఫీసు పనిచేయు వేళలలో తెలుసుకొనవచ్చును.

		ధరావతు
1	1976-77 సంవత్సరానకు ఇన్‌పీరియల్ మరియు మీనియలు పిల్పందికి దుస్తులు మరియు పాదరక్షలు సప్లయిచేయుటకు	రు. 25-00
2.	మాతా శిశుసంక్షేమ కేంద్రమునకు కావలసిన మందులు సప్లయిచేయుట	15-00
3.	ఈ పంచాయితీ పరిధిలోగల చెట్లకు సంబరింగు చేయుట	25-00

(సం) జి. రామారావు
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

నేడే చేరండి

మా బాలాజీ గ్రూపులో

పూర్తిగా బ్యాంక్‌చే గ్యారంటీ చేయబడినది

నోటు : మీరు ఎన్ని పాస్ బుక్‌లయినా కొనవచ్చును. పూర్తి చెల్లింపు పాస్‌బుక్‌లో మదుపుచేయండి. ఏ పాస్‌బుక్‌లోనైనా సేవింగ్ సొమ్ము తీసుకోదలచినచో—ప్రతి దానికి వారి పేరుతో ప్రత్యేకంగా బ్యాంక్ గ్యారంటీ ఇస్తుంది.

ఇదిగో చూడండి — మీరు ఏ విధంగా గెలుపొందుతారో — పొదుపు చేస్తారో

మా బాలాజీ గ్రూపులో మీ పేరు రిజిస్టరు చేసుకోండి మీరు చేయవలసినదల్లా మొదటి నెల రు. 23/-లు ఆ తర్వాత 21 నెలలు నెలకు రు. 19/-లు. 23 వ నెలలో రు. 10/-లు మాత్రమే చెల్లించండి.

మీరు మొత్తము మదుపుచేసినది
రు. 432/-లు మాత్రమే

మీరు ఒకసారే రు. 432/-లు పంపితే!

మీరు పొందే లాభము :

మేము మీకు రు. 30/-ప్రత్యేక బోనస్ ఇస్తాము. అంటే మీరు చెల్లించవలసినది రు. 402/- (2) ప్రతి నెలా వాయిదాల చెల్లింపు చిక్కులు ఏమీ ఉండవు. స్కీము అయ్యేంతవరకూ పూర్తి చెల్లింపు సభ్యుడుగా సమోదు అయిపోతారు.

మీరు ఎంత సొమ్ము పొదుపు చేసినా
రు. 432/-లు అయినా
లేదా రు. 10,000 లు
లేదా రు. 1,00,000
అయినా మీరు [illegible]
ఇది బాధను ఇవ్వబడే స్కీము. అందుచేత మీ సొమ్ము మీకు తిరిగి నమ్మకంగా వస్తుంది.

ఆపైన పాస్ బుక్ ఒకటికి రు. 200/- !

మీరు ఎంత సొమ్ము పొదుపు చేసినా రు. 500/- లేదా ఆపైన [illegible] అయితే మీ సేవింగ్ మొత్తమునకు మూడురెట్లు. ఆపైన బహుమతి సొమ్ము పొందుతారు. మరియు బహుమతిదారులు ఒక దాని తర్వాత ఒకటి జరిగే 50 నెలవారీ డ్రాలలో వారికి అదృష్టము ఉన్నంతవరకు బహుమతులు పొందే ఏ నెలలోనైనా గెలుపొందవచ్చును.

ఎట్టి నిర్బంధము లేదు!
ఎట్టి పరిమితులు లేవు!

సభ్యులందరికీ, నమోదు అయిన వెంటనే ఒక 16" హాండ్‌బాగ్ ఉచితం!

మొత్తం బహుమతుల సంఖ్య
61,000 మరియు
ఆపైన అనగా
రు 2,00,000
రు. 1,00,000

పూర్తి వివరములకొరకు మీ సమీప బ్రాంచిని లేదా ఆంధ్రా బ్యాంక్ దేనిలోనైనా లేదా ఏజెంట్లను లేదా

గుజరాత్ సేవింగ్స్‌ను సంప్రతించండి

ఆంధ్ర మెయిన్ బ్రాంచీలు :

* కోటవారి బిల్డింగ్, బీసెంట్ రోడ్డు, గాంధీనగరం, విజయవాడ-3. * 5-1-751, బ్యాంక్ వీధి, కోఠి, న్యూ జాక్‌మహల్ హోటల్ ఎదురుగా. టెలి: 53706, హైదరాబాద్-500 001. * 46-22-5, స్టేషన్ రోడ్డు, విశాఖపట్టణం-4. * డాక్టరు సుబేదార్ క్లినిక్ పైన, గాంధీచౌక్, విజయవాడ. * 3-8-27, షా బజార్, మహబూబ్‌నగర్. * 1-6-51, వస్త్రవ్యాపారి, క్లాక్‌టవర్ వద్ద, మార్కెట్ రోడ్, జగిత్యాల్, కరీంనగర్ జిల్లా.

బ్రాంచీలు :

* అనంత్ లాడ్జి బిల్డింగ్, హనుమకొండ చౌరస్తా, వరంగల్ జిల్లా. * 38-39, చంద్రలోక్ బిల్డింగ్, 111 సరోజినిదేవి రోడ్, కోఠిమండల్‌కు ఎదురుగా, సికింద్రాబాద్-3. టెలి: 72659. * 3199, సుభాష్‌రోడ్, సంతోష్ స్వీట్సు ఎదురుగా, సికింద్రాబాద్-3. * 3-4-577, లోధ్ఠ అప్ రెవెన్యూ (ఎక్సైజ్) ఎదురుగా, నారాయణగుడ, హైదరాబాద్-29. టెలి: 34405 * జయప్రద ఏజెన్సీ, మెయిన్ రోడ్, రాజమండ్రి-3 * దయాల్ & కం, ఏలూరు. * భవానీ ట్రేడర్సు, బ్రింక్ రోడ్, నెల్లూరు. హెచ్.ఓ. 518, కల్యాణదేవి రోడ్, బొంబాయి-400 002 టెలి : 310 605-310 533.

భారత దేశమంతటా బ్రాంచీలు కలవు.




ఎండా, వానా, మీ శ్రమా దాంతో బాటు బ్యాంక్ ఆఫ్ బరోడా

ఇవన్నీ కలిస్తే ఏ భూమైనా మరింత బాగా పండుతుంది.

బ్యాంక్ ఆఫ్ బరోడా వారు వ్యవసాయదారుడికిచ్చే సహకారం వివిన్న క్షేత్రాలకి విస్తరించింది.

విత్తనాలు, ఎరువులు, వ్యవసాయపు పనిముట్లు, ట్రాక్టర్లు భూమియొక్క అభివృద్ధికి, పొలంలో అవసరమైన కట్టడాలకూ, పంపుసెట్లకూ, యింకా, యితర చిన్నతరహా నీటి పారుదల సౌకర్యాలకూ — మీ అవసరమేమిటో చెప్పండి చాలు — మీకు అందుతుంది వారి సహకారం.

పండుల పెంపకం, పాడి పరిశ్రమ, కోళ్ళ పెంపకం, గోబర్ గ్యాస్, కూరగాయల తోటలు, పళ్ళ తోటలు బోటి లాభసాటి వ్యాపారాల్లోకి మీ కార్యక్రమాల్ని విస్తరించనివ్వండి.

బ్యాంక్ ఆఫ్ బరోడా మీ శ్రమను గుర్తించి, అన్ని రంగాల్లో మీకవసరమైన సహకారాన్ని అందిస్తుంది. వివరాల కోసం, మీ దగ్గరలోనున్న బ్రాంచిని సందర్శించండి.

బ్యాంక్ ఆఫ్ బరోడా
భారత ప్రభుత్వ యాజమాన్య సంస్థ

BOB 16

భారతప్రఖ్యాత సుప్తరోగముల నివారణ నిపుణులు డాక్టర్

రాయ్

పురుషులబలహీనతకు ప్రత్యేక (V D) మహవ్యాధులకు చికిత్స చేయబడును.
సందర్శించు వేళలు: ఉ. 8 నుండి 1 గం. వరకు, సా. 4 గం. నుండి రాత్రి 9-30 వరకు

రాయ్ మెడికల్ హాల్
గాంధీనగరము. అలంకార్ టాకీసు ఎదుట,
విజయవాడ — 3.
[ఫోన్. 74658]

Silent Movie Home Cinema projector



Price Rs. 90
For detailed Catalogue write in English with 45 np. Stamp
FILM COMPANY
3 T C N St
SIVAKASI-626 123

మహిళల నాల్గవ క్రికెట్ టెస్ట్‌లో ఇండియా విజయం

పాట్నా, నవంబరు 20— భారత—వెస్టిండీస్ మహిళల జట్ల మధ్య ఇక్కడ జరిగిన నాల్గవ క్రికెట్ టెస్టులో నిన్న వెస్టిండీస్ జట్టును అయిదు వికెట్ల తేడాతో భారత జట్టుఓడించి టెస్టులో గెలుపొందింది.

ఇంతకుముందు ఈ రెండు జట్ల మధ్య జరిగిన మూడు టెస్టులు 'డ్రా'గా ముగిశాయి.

వెస్టిండీస్ జట్టును భారత జట్టు ఓడించిందని ప్రకటించగానే మ్యాచ్‌ను తిలకిస్తున్న ప్రేక్షకులు పట్టలేని ఆనందంతో స్టేడియంలో నృత్యాలు చేశారు.

భారత మహిళల జట్టు విజయానికి స్పిన్నర్స్ ఎస్. కులకర్ణి, షర్మిలా చక్రవర్తి ముఖ్య కారకులు. 14 పరుగులిచ్చి కులకర్ణి నాలుగు వెస్టిండీస్ వికెట్లను తీసుకోగా, 17 పరుగులిచ్చి షర్మిలా చక్రవర్తి మూడు వికెట్లు తీసుకున్నారు.

స్కోరు వివరాలు:

వెస్టిండీస్ :— 127. 88. ఇండియా :— 161. (తొమ్మిది వికెట్లకు డిక్లేర్) 55. అయిదు వికెట్లకు.

ద్వితీయ జాతీయ మహిళల క్రీడోత్సవాలు

న్యూఢిల్లీ, నవంబరు 20— ద్వితీయ జాతీయ మహిళల క్రీడోత్సవాలు నిన్న ఇక్కడ నేషనల్ స్టేడియంలో ప్రారంభమయినాయి.

కేంద్ర విద్యాశాఖ మంత్రి ప్రొఫెసర్ నూరుల్‌హసన్ ఈ క్రీడోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ. నానాటికి పెరిగిపోతున్న ప్రపంచ స్థాయిని చేరుకోవడానికి క్రీడలలో తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి, శరీర దారుఢ్యాన్ని, శక్తి, సామర్థ్యాలను పెంపొందించుకోవలసిందిగా యువజనులకు ప్రధాని చేసిన విజ్ఞప్తిని గుర్తు చేశారు.

వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన 1800 మంది బాలికలు ప్రదర్శించిన విన్యాసాలను ప్రొఫెసర్ హసన్ తిలకించారు.

స్టేడియంలో జ్యోతిని మంజిత్ వాలియా వెలిగించారు. ఆ తరువాత టీమ్ కెప్టెన్‌లు ప్రమాణ స్వీకారం చేశారు.

ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని 20 వేలకు మందికిపైగా పాఠశాల పిల్లలు. ప్రత్యేక ఆహ్వానితులు తిలకించారు.

ప్రారంభం రోజున నిన్న జరిగిన క్రీడలలో హాకీఆటలోరాజస్థాన్ జట్టు మహారాష్ట్ర జట్టును 1—0గోల్స్ తేడాతో ఓడించింది.

పంజాబ్ జట్టు మిజోరాం జట్టును, కంబైన్డ్ యూనివర్శిటీస్ జట్టు—ఒరిస్సా జట్టును 12—0గోల్స్ తేడాతో ఓడించాయి.

వాలీబాల్ పోటీలలో ఆంధ్రప్రదేశ్ జట్టు—అస్సామ్‌ను 13-5. 15-6. 15-6 పాయింట్ల తేడాతో ఓడించింది.

టెన్నిస్ పోటీలలో కేరళ—ఆంధ్రప్రదేశ్‌ను 3-0 స్కోరు తేడాతో ఓడించింది.

కబడ్డీ పోటీలో ఆంధ్రప్రదేశ్—ఒరిస్సాను 28-17 పాయింట్ల తేడాతో ఓడించింది.

బ్యాడ్మింటన్‌లో పంజాబ్ — ఆంధ్రప్రదేశ్‌ను 3—0 స్కోరు తేడాతో ఓడించింది.

హాకీ ఆటలో ఆంధ్రప్రదేశ్‌పై పశ్చిమ బెంగాల్ గెలుపొందింది.

ఫుట్‌బాల్‌లో కర్ణాటకపై ఆంధ్రప్రదేశ్ గెలుపు

బెంగుళూరు, నవంబరు 20—ఇక్కడ జరుగుతున్న 26వ అఖిల భారత (దక్షిణమండలం) పోలీసు క్రీడోత్సవాలలో నిన్న చివరి రోజున ఫుట్‌బాల్ పోటీలో ఆంధ్రప్రదేశ్ జట్టు కర్ణాటకను 5-1 గోల్స్ తేడాతో ఓడించింది.

ఆట మొదటి సగంలోనే 2-1 గోల్స్ తేడాతో ఆంధ్రప్రదేశ్ జట్టు ఆధిక్యతతో వున్నది.

వాలిబాల్ పోటీలో 15-9.17-15 వరుస సెట్లలో కేరళ ఆంధ్రప్రదేశ్‌ను ఓడించింది.

కాకినాడలో చెరుగుడు పోటీలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కాకినాడ, నవంబరు 20— ఇటీవల మూడు రోజులపాటు "ఆనంద భారతి" మునిసిపల్ ఓపెన్ ఎయిర్ థియేటర్ ఆవరణలో శ్రీ రేమెళ్ళ తిరుపతిరావు మెమోరియల్ చెరుగుడు పోటీలు శ్రీరామ కృష్ణారావు పేట శ్రీ రామసమాజం వారి ఆధ్వర్యాన జరిగాయి.

పురపాలక సంఘం మాజీ అధ్యక్షులు శ్రీ పుట్టా వెంకటరమణమూర్తి పోటీలను ప్రారంభించారు. లోకసభ సభ్యులు శ్రీ మల్లిపూడి శ్రీరామ సంజీవరావు సభకు అధ్యక్షత వహించారు.

శాసనసభ్యురాలు శ్రీమతి గాదంశెట్టి కమలాదేవి బహుమతులను పంచిపెట్టారు. కార్యదర్శి శ్రీ ఎం. చంద్రారెడ్డి నివేదికను సమర్పించారు. కన్వీనరు శ్రీ ఎన్. ధర్మరాజు రెడ్డి వందన సమర్పణం చేశారు.

కాకినాడ శ్రీ ఎం. వి. తిరుపతిరాజు మెమోరియల్‌వారు. వీరవరం శ్రీ కోట సుబ్బారావు నాయుడు మెమోరియల్ వారు 8-8పాయింట్లతో ఉమ్మడి విజేతలుగా వచ్చారు.

కాకినాడకు చెందిన శ్రీ ఎన్.వి. రమణ ఉత్తమ క్రీడాకారునిగా బహుమతిని పొందారు.

శ్రీ ఆర్. విశ్వేశ్వరరావు రిఫరీగా వ్యవహరించారు.

పాపులర్ షూ మార్టు

మా బ్రాంచీలలో జతలుకొని ఉచిత బహుమతి కూపనులు మీరు పొందారా? లేనిచో నేడే జత కొని బహుమతి కూపను పొందండి. బహుమతి కూపన్లు పొందుటకు ఆఖరు తేదీ 30-11-76. మొత్తం బహుమతుల విలువ రు. 22,000/- మొత్తం బహుమతుల సంఖ్య 138. హెచ్. ఓ. విజయవాడ—3

తప్పక చూడండి! కె. బాలచందర్
కోటివిద్యలు కూటికొఱకే



నవంబర్ 26 విడుదల! ఉదయం ఆటతో

మారిచ్చిన బలంతో... మా మరో సాహసం!
దేవుడే గెలిచాడు
సరికొత్త తరహా కథతో సినిమా అందించడం ఈ రోజులలో చాలా సాహసం అంటారు! ఆ సాహసం... మా విషయంలో మాత్రం ఎప్పుడూ సంతోషదాయకంగానూ, విజయవంతంగానూ రుజువు అవుతూ వచ్చింది! అది మీ ఆదరణ! మీ అభిమానం!! ఇప్పుడు మరొక సరికొత్త తరహా కథతో మీరు మెచ్చిన విజయ నిర్మల దర్శకత్వంలో నేను సమర్పిస్తున్న చిత్రం 'దేవుడే గెలిచాడు!' కోరికలు తీరకుండా చనిపోయిన మనిషియొక్క ఆత్మ ఏమవుతుంది?..... ఆ ఆత్మ మనుషుల మధ్యే తిరుగుతూ వుంటుందా? అలా వుంటే తన తీరని కోర్కెలు తీర్చుకోడానికి ఏం చేస్తుంది? ఈ విచిత్ర ప్రశ్నలకు ఒక వినూత్న రూపకల్పన... 'దేవుడే గెలిచాడు!' ఈ కొత్త దనం మీ అందరికీ నచ్చుతుందని ఇదివరకటి మా చిత్రాలలాగే ఇదికూడా మీ ప్రత్యేక ఆదరణను అందుకోగలదనీ నా నమ్మకం.... సదా మీ అభిమానాన్ని కోరే...
మీ కృష్ణ

'పెద్దపైడితల్లి అంటే ఏమనుకున్నారో! నే నసలే..... టగ్గాఫోర్ మనిషిని!'
యిమ్మణ్ణి శేషగిరిరావు సమర్పించు...
శ్రీ సాయిరమణ సినీ ఎంటర్‌ప్రైజెస్
నీలాంటి తిప్పు
నిర్మాత: వి. ఆర్. యస్. శర్మ, దర్శకత్వం: డి. యస్. ప్రకాశరావు
త్రీఫిలింస్ WEEKLY

భర్త చనిపోయిన ఏడేళ్ల తర్వాత.....ఒక 'బాలుడు' అదే రూపురేఖలలో వచ్చి... 'నేనే నీ భర్తని' అంటే ఆమె ఏం చెయ్యాలి? ఆ బాలుడ్ని.....తల్లిగా లాలించాలా? భార్యగా ప్రేమించాలా? విచిత్రయదార్థగాథ చూడండి!..

దేవుడు చేసిన బొమ్మలు
కథ శ్రీకృష్ణ దర్శకత్వం: హనుమాన్‌ప్రసాద్

ఆంధ్రప్రదేశ్ అవతరించి 20 సంవత్సరాలయింది ఈ రెండు దశాబ్దాల కాలంలోనూ తెలుగు నాట చారిత్రక రాజకీయ ఆర్థిక సాంఘిక సాంస్కృతికరంగాల్లో గణనీయమైన పరిణామాలు వచ్చాయి ఈ అన్నిరంగాలకు సంబంధించిన
1240 పేజీలు — సమగ్ర సమాచార మాలిక — ఫుల్ కాలిక్కో బైండ్
తెలుగు తరాల జీవిత రంగ ప్రతిబింబం
తెలుగు
ఆంధ్రప్రదేశ్ దర్శిని
1/4 పేజీ సైజు — 80 రూపాయలు పోస్టేజీతో సహా
అన్ని వివరాలున్న పెద్ద చిత్ర పటంతోసహా
విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్
బుంద్రుం బిల్డింగ్స్ * విజయవాడ-4
బ్రాంచులు
విశాలాంధ్ర బుక్ హౌస్
విజయవాడ, హైదరాబాద్, విశాఖపట్నం, అనంతపురం, తిరుపతి లోనూ అన్ని పుస్తకాల షాపుల్లోనూ లభిస్తుంది

రైతులపాలిట 'కల్పతరువు'! ప్రసిద్ధిగాంచిన హెవిడ్యూటీ
హిందూస్థాన్ 50 హెచ్. పి. ట్రాక్టరు
(జకస్లోవేకియా కొలాబరేషన్‌తో ఇండియాలో తయారగుచున్న ఒకే ఒక 50 హెచ్. పి. ట్రాక్టరు)



అత్యంత విలువైన — సౌలభ్యములతో, లక్షణములతో, సాధనములతో
ఏ మాత్రం భర హెచ్చింపు లేకుండా లభిస్తుంది.

—: హిందూస్థాన్ 50 హెచ్ పి. ట్రాక్టరు ప్రత్యేకతలు :—
* స్లో ఇంజను స్పీడుతో - అధిక శక్తి
* డిఫరెన్షియల్ లాక్—ఇండిపెండెంటు సేఫ్టీ బ్రేక్ మరియు హెవీడ్యూటీటైర్లతో 6.50×20 Front 16.9×28 Rear
* 4 సిలిండర్లు, 4 విడి సిలిండరు హెడ్సు
* ప్రత్యేకముగా తయారుచేయబడినవి
* లోతు దుక్కికి, దమ్ముకు 20 టన్నుల బరువు
* సులభముగా లాగుటకు ప్రసిద్ధిగాంచినది

శ్రీకాకుళం, విశాఖపట్నం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఖమ్మం, గుంటూరు, ప్రకాశం జిల్లాలకు, ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ అంతటికి మమ్ము ప్రధాన డీలర్లుగా నియమించినందులకు సంతోషపూర్వకముగా రైతు సోదరులకు తెలియజేయదగినది. నేటి అడ్వాన్సు బుకింగ్ తీసుకొనబడును.

M/s. నవోదయా భారత్ కిసాన్ ఇండస్ట్రియల్ సర్వీస్,
ప్రైజర్‌పేట-కాకినాడ. (ఫోన్: 4335) * బ్రాంచి: సాంబశివపేట, గుంటూరు. (ఫోన్: 22487 పి.పి.)

అందానికి, ఆనందానికి ఉవ్విళ్ళూరించే అనేక రంగులలో సరికొత్త డిజైనులలో మీరు మెచ్చే బాంబేడైయింగ్, గ్వాలియర్ రేమాండ్స్, డిగ్జామ్, అంబికా, సుభాష్ ఒ. సి. యం. మొదలగు మిల్లుల టెరీన్, టెరివూల్, టెరికాటన్, సూటింగులు, షర్టింగులకు మా ప్రత్యేక
జెంట్స్ షో రూముకు
దయచేసి మీ డబ్బును ఆదా చేసుకొనండి.
ప్రిన్స్ షోరూమ్



ఓపెంటు రోడ్, విజయవాడ-2.
ఫోన్: 77801.

జిన్నీ బాబా జానీ
కలర్
నేడు 4 విజయవాడ (శేషమహల్, నవరంగ్ A.C.) గుంటూరు... శ్రీవిజయలక్ష్మి ఆటలు!
తండ్రిని మించిన కూతురు జిన్నీ స్మగ్లర్స్ ఆటలు ఎలా కట్టించింది?!
హేమమాలిని... రాజేష్‌ఖన్నా... చిత్రికపూర్, రణధీర్ కపూర్... అంజాద్‌ఖాన్ & మెహమూద్
మరియు మెహమూద్ బిరుదు నవరంగ్ మూవీస్ వారి ధారావాహినిగా



Printed and Published by K.L.N. Prasad at Andhra Printers Ltd, Vijayawada-1
Editor: Narla Venkateswara Rao
Resident Editor: Nandury Ramamohana Rao